నవతెలంగాణ
నవ్య తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com

ప్రాణాలకు మనమే భద్రత కల్పించుకోవాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



మన ప్రాణాలకు మనమే భద్రత కల్పించుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇంటి వద్ద మీ కోసం ఎదురు చూసే మీ కుటుంబ సభ్యులు ఉంటారనే ఆలోచన మీలో ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని అల్మాస్ ఫంక్షన్ హాలు లో రాష్ట్ర రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీస్, వెస్టెర్న్ ఆంధ్ర టోల్వేస్ ప్రైవేటు లిమిటెడ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ మన ప్రాణాలకు మనమే భద్రత కల్పించుకోవాలన్నారు. ప్రమాదాలు ఏ రూపంలో వస్తాయో తెలియదని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఆరోగ్య భీమా తీసుకోవాలని, ఆరోగ్య భీమా ఉంటే ఆరోగ్య సమస్యలకి ఇబ్బందులు రావన్నారు. సెల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయరాదని ఆయన సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో విద్య వైద్యం పటిష్టంగా తయారు చేస్తున్నాం అన్నారు. మిమ్మల్ని నేను ఓటు బ్యాంకుగా భావించడం లేదని, శ్రమజీవులుగా , నా ఆత్మీయులుగా భావిస్తున్నాను అని ఆయన చెప్పారు. మీరు నిబంధనలకు లోబడి ఉంటే మీకు ఏ సమస్యలు రావన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పోతే చట్టం తన పని తాను చేస్తుందని హెచ్చరించారు. ప్రతి ఆటో డ్రైవర్, క్యాబ్ డ్రైవర్ నాకు సంబంధించిన వారేనని, మీకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మీ పిల్లల విద్య, వైద్యానికి తోడ్పాటు అందిస్తామన్నారు. అందుకు అన్ని రకాలుగా అండగా ఉంటానని తెలిపారు. శ్రామిక వర్గం వారికి కూడా మహబూబ్ నగర్ విద్యా నిధి మాదిరిగా ఎలాంటి కార్యక్రమాలు చేయాలనే ఆలోచన చేస్తున్నానని, జిల్లా అధికారులతో కలిసి కార్యరూపం దాల్చే ప్రయత్నం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కరపత్రాలను, తెలంగాణ ఫోర్ వీలర్స్ డ్రైవర్స్, హైర్ వేహికిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రతా మాసోత్సవాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో కిషన్, వాసుదేవ్, వర్టికల్ డిఎస్పీ సుదర్శన్, ట్రాఫిక్ సిఐ భగవంత్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఐఎన్టీయుసి రాములు యాదవ్, ఆర్టీఏ సభ్యులు సలీం, జిల్లా ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, నాయకులు అజ్మత్ అలి, లీడర్ రఘు, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ఉంటా:ఎమ్మెల్యే

నవతెలంగాణ -మహబూబ్‌నగర్



మత్స్యకారులకు అండగా ఉంటానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ముదిరాజ్ లు కష్టపడే తత్వం కలిగి సమాజానికి ఏదైనా చేయాలనే మంచి ఆలోచన కలిగి ఉంటారని, ముదిరాజ్ లు పట్టుదలకు మారుపేరు అని ఆయన చెప్పారు. అనంతరం తెలంగాణ మహాసభ జిల్లా అధ్యక్షులుగా ఎంపిక మెట్టుకాడి ప్రభాకర్‌ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి అభినందించారు. మెట్టుకాడి ప్రభాకర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, గంజి ఆంజనేయులు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, సిర్ర నారాయణ, తెలంగాణ జిల్లా మహాసభ అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్, నవాబ్ పేట మార్కెట్ కమిటీ చైర్మన్ లింగం తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా జాన్‌వెస్లీ

• యువజన సామాజిక ఉద్యమాలు లో కీలక పాత్ర

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో రాష్ట్ర మహాసభలు జరిగాయి. కేంద్ర రాష్ట్ర సీపీఐ(ఎం) నాయకుల పర్యవేక్షణలో జరిగిన మహాసభలు మంగళవారంతో ముగిశాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అమరచింత గ్రామంలో జాన్ వెస్లీ జన్మించారు. జాన్ వెస్లీ అంచలంచలుగా ఎదిగి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు మంగళవారం చేపట్టారు. అమరచింత వనపర్తిలో విద్యను ఉభ్యసించారు. డీవైఎఫ్ఐ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతల్లో ఉండి అనేక కార్యక్రమాలు చేపట్టారు కూడా. విద్యార్థి దశలో సైతం వామపక్ష విద్యార్థి ఐక్య కార్యాచరణ ఉద్యమ బలోపేతం కోసం కృషి చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనలలో చూరుకుగా పాల్గొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న కులవ్యవస్థ సామాజిక వివక్షను రూపుమాపడానికి ఆయన కేవీపీఎస్ సారధ్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. కులవివక్షను పరిశీలించడానికి వచ్చిన జస్టిస్ పున్నయ్య కమిషన్ వచ్చిన సందర్భంగా బి వెంకట్‌తో పాటు జాన్‌వెస్లీ జిల్లాలో తిరిగారు. యువజన సామాజిక ఉద్యమాలలో ఉమ్మడి రాష్ట్రంతో పాటు మహబూబ్‌నగర్‌లోను ఆయన ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులుగా ఉంటూ నాగర్ కర్నూల్ వనపర్తి పార్టీని గైడ్ చేస్తున్నారు. నాలుగు రోజులుగా జరిగిన రాష్ట్ర మహాసభలలో మహబూబ్‌నగర్ ప్రాంతానికి చెందిన జాన్ వెస్లీ ఏకగ్రీవంగా ఎంపిక కావడం పట్ల ఉమ్మడి మహబూబ్‌నగర్ సీపీఐ(ఎం) జిల్లా పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



క్రీడలలో ప్రతి ప్రదర్శించి జోన్ కు గుర్తింపు తేవాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రాష్ట్రస్థాయి 20 ఈవెంట్స్ కు ఎంపికైన పోటీ దారులు వివిధ క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించి జోగులంబ జోన్ 7 కు గుర్తింపు తీసుకురావాలని డిఐజి ఎల్.ఎస్. చౌహన్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో 2024 25 పోటీ దారులను ఆయన అభినందించారు. 3వ తెలంగాణ పోలీసు గేమ్స్ , స్పోర్ట్స్ మీట్ 2024-25 కి ఎంపికైన జోగులాంబ జోన్-7 జోనల్ టీమ్ క్రీడాకారులకు ట్రాక్ సూట్లు ,షడస్ అందజేశారు. ఈ సంధ్భంగా మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తిని పెంచడంలో, అలాగే వారి శారీరక ధృఢత్వాన్ని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. క్రీడలు మనోబలాన్ని పెంచడమే కాకుండా, దృఢమైన ఆత్మవిశ్వాసాన్ని కూడా కల్పిస్తాయని అన్నారు. పోలీసు అధికారుల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపరచడం కోసం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన దశగా పేర్కొన్నారు. 20 ఈవెంట్లలో సెలెక్ట్ అయిన 87 మంది పోటీదారులు వివిధ క్రీడలలో తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో తమ జోన్‌కు గౌరవాన్ని తీసుకురావడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు. కార్యక్రమం క్రీడల ప్రాముఖ్యతను చూపించేలా, స్నేహభావం, క్రీడాస్ఫూర్తి, ధృఢ సంకల్పం విలువలను పోలీస్ విభాగంలో ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్

నవతెలంగాణ-హన్వాడ

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమంలో హన్వాడ మండలం నుంచి మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జంబూలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రం ప్రెస్ క్లబ్ లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ తోనే మాదిగల బతుకులు మారుతాయి అని అన్నారు వర్గీకరణ చేయాలనీ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా ఒక వర్గం అడ్డుకుంటుందన్నారు. ప్రస్తుతం వర్గీకరణ కోసం తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పులకార్యక్రమనికి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారుఎమ్మార్పీఎస్ నాయకులు కిందింటి కిరణ్ ,నరేందర్ అంజిలయ్య, వెంకటయ్య, రాజు, బాలకిష్టయ్య,ప్రవీణ్, మెట్టు ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

టీడీసీఏ టోర్నీలో సెమిస్ కు చేరిన ఉమ్మడి జిల్లా జట్టు

నవతెలంగాణ-మహబూబ్ నగర్



హైదరాబాద్ లోని దోమల గూడలో జరుగుతున్న తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అంతర్ జిల్లా టీ-20 క్రికెట్ టోర్నమెంట్ లో ఉమ్మడి జిల్లా జట్టు మెరుగైన ప్రతిభ కనబ రిచింది. మంగళవారం మెదక్ జట్టుతో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా జట్టు 33 పరుగుల తేడాతో విజయం సాధించి సెమీఫైనల్ కు చేరింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఉమ్మడి జిల్లా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 178 పరుగులు చేసింది. జట్టులో రవితేజ 61 బంతుల్లో 11 పోర్లు కొట్టి 82 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన మెదక్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. జట్టులో రిశ్వంత్ 40 పరుగులు చేశాడు. జిల్లా బౌలర్లు రవితేజ 2, రాంచరణ్ 2 వికెట్లు తీశారు.

ఉమ్మడి జిల్లా ప్రతినిధుల అభినందనలు

టీడీసీఏ అంతర్ జిల్లా టోర్నీలో సెమీఫైనల్ కు చేరడంపై ఉమ్మడి జిల్లా కన్వీనర్ నవీనకుమార్, జట్టు కోచ్ నవాజ్ , మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా జట్టును అభినందించారు. ఇదే స్ఫూర్తితో సెమీఫైనల్, ఫైనల్లో మెరుగ్గా ఆడి అంతర్ జిల్లా టోర్నమెంట్ లో చాంపియన్ గా నిలవాలని ఆకాంక్షించారు. అంతకుముందు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి, టీడీసీఏ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించి ఆయా క్రీడాబట్లను అభినందించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్‌లో గ్రామపంచాయతీ కార్మికురాలు వేపూరి జానకమ్మ (60) మంగళవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ బోడ నరేందర్ అక్కడికి వెళ్లి వేపూరి జానకమ్మ అంత్యక్రియల కోసం 5వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామపంచాయతీ తరపున అంత్యక్రియల కోసం పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ పదివేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు సుదర్శన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ, టీఆర్ఎస్ నాయకులు నీరటి శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ , కురుమయ్య గౌడ్, నర్సింలు గౌడ్ ,కిష్టయ్య, వేపూరి రామయ్య, జోగు పెంటయ్య, కావలి నరేష్ ,మధుసూదన్ రెడ్డి, భీమయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలి :ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు సుద్దాల హనుమంతు పేరుతో చేపట్టబోయే సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని మహ బూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 5, 6 తేదీల్లో నిర్వహించనున్న సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల పోస్టర్లను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మూడా, మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్లు మల్లు నరసింహారెడ్డి, లక్ష్మణ్ యాదవ్, ఆనంద్ కుమార్ గౌడ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలను, యువతను చైతన్యం చేయాలనే మంచి ఆలోచనతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల వేదిక అధ్యక్షులు బెక్కం జనార్ధన్ గౌరవ అధ్యక్షులు డా. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. కురుమూర్తి, ఉపాధ్యక్షులు ఎం. కురుమయ్య రాములు, కార్యదర్శి ఎం.బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండ జాతరకు అవసరమైన ఏర్పాట్లు చేయండి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్



ఫిబ్రవరి 7 నుండి మార్చి 16 వరకు నిర్వహించనున్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను(జాతర) అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై మంగళ వారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఆయన ఎస్పీ.డి జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లతో కలిసి సన్నాహక సమావేశాన్ని నిర్వహి ంచారు. ఈ సమావేశంలో బ్రహ్మోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణలోనే చిన్న తిరుపతిగా పేరుగాంచిన మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వేలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని,గత సంవత్సరం జరిగిన లోటుపాట్లు జరగకుండా ఈ సంవత్సరం భక్తులు అసౌర్యానికి గురి కాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన తాగునీరు, శానిటేషన్, టాయిలెట్లు ,బందోబస్తు రద్దీ నియంత్రణ,పార్కింగ్ వంటి సౌకర్యాలను కల్పించాలని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా స్వామివారి దర్శనం సులభంగా అయ్యేలా చూడాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు మానిటరింగ్ కమిటీ,వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ,పుడ్ కమిటీ,ఫైనాన్స్ కమిటీ,ఫెస్టివల్ కమిటీ,లా అండ్ ఆర్డర్ అర్ కమిటీలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్యూ లైన్ నిర్వహణ,షీ టీమ్ లు,మఫ్టీ టీమ్ లు,ప్రత్యేక పోలీస్ టీమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు భాగంగా ముఖ్యమైన రోజులైన ఫిబ్రవరి 12 న స్వామి వారి గరుడ వాహన సేవ, రథోత్సవం,ఫిబ్రవరి 26 న మహా శివ రాత్రి, అలాగే మార్చి 14న శ్రీ అమ్మవారి తిర కల్యాణోత్సవం, రాత్రి గరుడ వాహన సేవ, విమాన రథోత్సవం ఉంటాయన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలు పోస్టర్ ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,దేవాలయం చైర్మన్,పాలక వర్గ సభ్యులు ఆవిష్కరించారు. సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు, మన్నెంకొండ దేవస్థానం చైర్మన్ అలహరి మధుసూదన్, డి.అర్.ఓ.కె.వి.వి రవి కుమార్ వివిధ శాఖల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

జిల్లా ఆస్పత్రిలో 3 నెలలుగా ఆగిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



పేదలు ఎక్కువమంది కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కోసం పేర్లు నమోదు చేసుకున్న మూడు నెలలుగా జరగడం లేదని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. మంగళవారం జిల్లా డిఆర్ఓ గారికి దళిత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నుంచి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా, ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరెడ్డి పరమేశ్వర్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య, బహుజన మహనీయుల శోభయాత్ర, జిల్లా అధ్యక్షులు పాతూరు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, కేవీపీఎస్ నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ నియంత్రణ, పాటించాలని, చెబుతోంది, జిల్లాలో పేదలు ఎక్కువ మొత్తంలో, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం, పేర్లు నమోదు చేసుకుని, నెలల తరబడి, ఎదురుచూస్తున్నారు. కానీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో, కుటుంబ నియంత్ర ఆపరేషన్లు చేయడం లేదు. పేరు నమోదు చేసుకున్న వాళ్లు, ఎప్పుడు చేస్తారనే సంబంధిత అధికారులు కలిసి అడిగితే, నీకు అంత తొందరగా ఉంటే ప్రైవేట్ హాస్పిటల్లో, చేయించు కోండి, ఇక్కడ చేయాలంటే మేము పిలిచినప్పుడు రండి అని, బాధిత మహిళలను బెదిరిస్తున్నారు. బాధితులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక నరక యాతన అనుభవిస్తున్నారు. జిల్లా ఆస్పత్రిలో 2023 నవంబర్ నెల నుండి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం, పేరు నమోదు చేసుకున్న వాళ్ల వందలాది మంది ఉన్నారు. ఆపరేషన్ చేయకపోవడానికి, హాస్పిటల్స్ లో, జిఎన్ఎమ్, డ్యూటీ డాక్టర్లు, చెప్తున్న కారణాలు ఏమంటే, ఇక్కడ ఆపరేషన్ చేసే , డాక్టర్స్ లేరని, మందులు అందుబాటులో లేవని, రకరకాల కారణాలు చెబుతున్నారు. జిల్లా కేంద్రంలో ఉన్నతాధికారులు రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించాలని వారి కోరారు. సంబంధిత అధికా రులు ఆపరేషన్ థియేటర్ మార్చే పనిలో ఉన్నామని సమాధానం చెబుతూ ఉంటే జిల్లా వైద్య అధికారి అలాంటిది ఏమీ లేదని సమాధానం ఇవ్వడం అనేక అనుమానాలకు దావిస్తుందని వారు ఆరోపించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

నవతెలంగాణ-నవాబ్ పేట

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలను నేరుగా వంటగదిలో వెళ్లి వంట సరుకులను కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం, పోషకాలతో కూడిన భోజనం అందించాలని వంట నిర్వాహకులకు ప్రిన్సిపాల్ మాదవికి కీలక ఆదేశాలు ఇచ్చారు. పాఠశాల తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయురాలకు కీలక ఆదేశాలు ఇచ్చారు విద్యార్థులకు విద్యలో నాణ్యత ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థునులకు కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని సంబంధించిన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వెళ్ళి రోగులకు ఓపీ సేవలను గురించి వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి నేరుగా రోగులతో అడిగి పరిశీలించి డాక్టర్ల పని విధానాన్ని రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందించే వైద్యము మందులను పరిశీలించారు రోగుల సౌకర్యార్థం ఆపరేషన్ థియేటర్ డ్రెస్సింగ్ రూమ్ బెడ్లను పరిశీలించారు.

అక్కడ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రమైనంగా వాతావరణం ఉండేటట్లు చూడాలని రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మెడికల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో జయరాం నాయక్ ఎంఈఓ నాగ్య నాయక్ డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి ఎంపీఓ భద్రు నాయక్ గిర్ధవార్లు ప్రవీణ్ కుమార్ కిరణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆసుపత్రి సిబ్బంది రాఘవేందర్ శ్రీనివాసులు రాములు సూపర్ వైజర్ లు నర్సులు ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

మత్స్యకారులసంఘం కాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -నవాబ్‌పేట..



ముదిరాజ్ తెలుగు మత్స్యకార రాష్ట్ర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. చేసిన కార్యక్రమంలో మండల ముదిరాజ్ నాయకులు మార్కెట్ చైర్మన్ హరలింగం ముదిరాజ్ అన్నారు. ఈ ఆవిష్కరణలో భాగంగా నవాబ్‌పేట మండల ముదిరాజ్ నాయ కులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్, తెలుగు మత్స్యకార సంఘాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుంది అని అన్నారు. రాజకీయ, సామాజిక,ఆర్థిక పరమైన అవకాశాలు కల్పిస్తుంది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధికి కృషి తోడ్పాటును అందిస్తుంది అని సూచించా

నేడు బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

నవతెలంగాణ -నవాబ్ పేట

మండల బీఆరెస్ నాయకులకు,ప్రజాప్రతినిధులు కార్యకర్తలకు లక్షన్న అభిమానులు తరలి రావాలని మండల అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం పది గంటలకు నవాబ్ పేట్ మండల కేంద్రంల్లో ఖ్లమూన్ హెూటల్ ఎదురుగా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాల యంలో మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనహృదయనేత,మాజీ మంత్రి వర్యులు,మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చర్లకోల లక్ష్మారెడ్డి హాజరవుతారని తెలిపారు.

భర్త చావుకు కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -నవాబ్ పేట..

మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన బైండ్ల నర్సింలు పక్కింటివారైనా జోగు యాదయ్య జోగు బాలరాజ్ నర్సింలు జోగు సీనులు కలిసి పొలంలో ఎవరూ లేని సమయంలో కట్టెలతో దాడి చేసి చావుకు కారణం అయ్యారని బైండ్ల నర్సింహులు భార్య బైండ్ల సునిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది తన భర్త చావుకు కారణమైన నలుగురిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అక్రమ సంబంధం అంటగట్టి ఉద్దేశపూర్వకంగానే తన భర్త చావుకు కారణమయ్యారని ఫిర్యాదులో పేర్కొంది అని ఎస్సై విక్రం తెలిపారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి చావుకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

ఎంపీడీవోకు సన్మానం

నవతెలంగాణ -నవాబ్ పేట

నవాబుపేట మండల ఎంపీడీఓగా ఉన్న జయరాం నాయక్ కు బెస్ట్ ఎంపీడీవో అవార్డు వచ్చినందుకు సేవాలాల్ సేన టీం తరుపున శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవాబు పేట మండలానికి పదవిలో వచ్చి 7 నెలలు గడవక ముందే ఇలాంటి బెస్ట్ ఎంప్లాయీ అవార్డు అందుకోవడం చాలా సంతోషమని సేవాలాల్ సేన కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు లావుడియా ప్రేమ్ కుమార్ నాయక్,రాష్ట్ర నాయకులు హరి నాయక్.అసెంబ్లీ ఇంచార్జి చందు నాయక్. మండల ఉప అధ్యక్షులు దేశ్య నాయక్, కార్మిక సేన అధ్యక్షులు ప్రకాష్ నాయక్ యువసేన అధ్యక్షులు వినోద్ నాయక్,సేవాలాల్ సేన మండల నాయకులు గోపాల్ నాయక్,వెంకట్ నాయక్,రాజు నాయక్,శ్యామ్ నాయక్,చందర్ నాయక్ తదితర సేవాలాల్ సేన నాయకులు యువకులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు పనిముట్ల పంపిణీ

నవతెలంగాణ-హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గడ్డపార బుట్ట పారా ఇతర పనిముట్లు వ్యవసాయ కూలీలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఐసిఐసిఐ ఫౌండేషన్ డెవలప్మెంట్ అధికారి ప్రకాష్ హాజరై మాట్లాడుతూ.. ఐసిఐసిఐ ఫౌండేషన్ ద్వారా గ్రామంలో వ్యవసాయ కూలీలకు ఒక గడ్డపార పారా బుట్ట ఇతర సామగ్రీ అందిస్తున్నామని అన్నారు గతంలో రైతులకు ఉపయోగపడే ఫామ్ పౌండ్లు 40 వరకు తవ్వించమని అన్నారు. వీటివల్ల నీరు నిల్వ ఉంచుకొని అధిక వ్యవసాయం చేసుకొనుటకు వీలు ఉంటుందని అన్నారు రైతులకు పంటలకు తెగుళ్ళ రాకుండా మందులను పిచికారి చేసేందుకు ఆర్గానిక్ మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఒంటరి మహిళల కోసం ఒక్కొక్కరికి 11 కోళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఐసిఐసిఐ డెవ లప్మెంట్ అధికారి ప్రకాష్ కోఆర్డినేటర్ కిష్టయ్య ,నాయ కులు బెస్త యాదయ్య ,నీరటి శ్రీనివాసులు, కథలి మాసయ్య, వేపూరి రామయ్య, కాలే శంకరయ్య , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ
వనపర్తి
బుధవారం | జనవరి 29. 2025 | www.navatelangana.com

ఉపాధి హామీ పనుల లక్ష్యాలను పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్



నవ తెలంగాణ- వనపర్తి

జిల్లాలో ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోపు పూర్తి చేసి, లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధి హామీ లక్ష్యాలపై ఎంపీఓలు, ఏపీఓలతో డి ఆర్ డి ఓ ఉమాదేవితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వందరోజుల పని లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కూలీలకు సమయానుసారంగా పేమెంట్లు పూర్తి చేయడమే కాకుండా, వారితో నిర్దేశించిన పనులను కూడా సక్రమంగా చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ వారానికి ఆ వారం 100% పేమెంట్లు పూర్తయ్యేలా ఏపీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీ పనులు అంతరాయం లేకుండా పూర్తి చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు తప్పకుండా నీరు అందించి సంరక్షించాలని ఆదేశించారు. నర్సరీలకు కూడా పేమెంట్స్ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా మంజూరు అయినా 317 మరుగుదొడ్లు పూర్తి చేయాలీలన్నారు. సామూహిక మరుగుదొడ్లు కూడా మార్చి లోపు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి యావరేజ్ వేజ్ రేట్, లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఎంపీఓలు, ఏపీఓలు హాజరయ్యారు

బండి సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలి

మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి మద్దిలేట్టి



నవతెలంగాణ- వనపర్తి

ప్రజా యుద్ధనౌక గద్దర్ పైన అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని, తన పదవికీ రాజీనామా చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి మద్దిలేట్టి డిమాండ్ చేశారు. ప్రజల గొంతుక, అణగారిన వర్గాలకు ఒక వేగుచుక్క గద్దర్ అని, ఆయన లేనిదే తెలంగాణ రాష్ట్రం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దర్ కు పదవులు కాదని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండే అవార్డు ఎప్పుడో సంపాదించారని తెలిపారు. గద్దర్ పై చిల్లర వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. తన పదవికి రాజీనామా చేయాలని, రాజ్యాంగ పదవులు అనుభవిస్తూ రాగద్వేషాలకు వ్యతిరేకంగా అతీతంగా ఉండాలన్నారు. మతి లేని, సోయి లేకుండా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బండి పద్ధతి మార్చుకోవాలని, బీజేపీకి మద్దత్తు తెలిపే వారికీ మాత్రమే పద్మ అవార్డు ఇస్తామనడం సిగ్గుచేటు అన్నారు. ప్రజా సేవ చేసిన వారికీ ఇచ్చే అవార్డ్ని స్వార్థం కోసం తమ బీజేపీ నాయకులకు విచ్చిన్నకారులకు, రాజ్యాంగ వ్యతిరేకులకు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కర్నె త్యాగయ్య, అంబటి రవి, రమేష్, యాదగిరి, నాగరాజు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని వినతి



నవతెలంగాణ- ఆత్మకూరు

పట్టణ ప్రాంతలలోనూఇందిరమ్మ ఆత్మీయ భరోసా ను అమలు చేయాలనీ మంగళవారం తెలంగాణా వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇ సందర్బంగా సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు ఎస్ అజయ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 6.గ్యారంటీలల్లోభూమి లేని పేదలకు ఏడాదికి 12000.నగదు ఇష్టమన్నా హామీ అమలులో కోర్రి లు పెట్టి పతకం అమలులో చిత్తశుద్ధి లేదని విమర్శించారు. 2023-24.ఆర్థిక సంవత్సరంలో జాబ్ కార్డ్ ఉండి 20.రోజులపని చేయాలనే నిబంధన ను ఎత్తి వేయాలన్నారు. పల్లె లకు మాత్రమే పరిమితం కాకుండా పట్టణల్లోను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని ఎమ్మార్వో రవికుమార్ కు మెమోరండం ఇచ్చారు. ప్రజా పాలన లో అన్ని సంక్షేమ పతకాలకు ఒకే అప్లికేషన్ అని తీరా. మళ్ళీ ప్రతి పతకం కు కొత్త గా దరఖాస్తులు ఏమిటని విమర్శించారు. పల్లె పట్టణాలు అనే తేడా లేకుండా ఆంక్షలు ఎత్తి వేసి అన్ని ప్రాంత ల్లోను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలనీ డీమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా కోశాధికారి వెంకటేష్. శ్యామ్ సుందర్.రవి. మహేందర్ అంజి. వెంకటేష్ మన్యం. రాములు జానీ.రాము.శ్రీను.అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నిరసన

నవతెలంగాణ- వనపర్తి

హైదరాబాద్ అమీర్పేటలో వెంకట మాధవిని భర్త గురుమూర్తి ముక్కలుగా నరికి చంపడంపై భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా, పట్టణ మహిళా నేతలు కార్యకర్తలు కళ్ళకు నల్లగంతలు కట్టుకొని, ప్లకార్డులు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, గీత, గౌరవ అధ్యక్షులు కళావతమ్మ మాట్లాడారు. గురుమూర్తి భార్య వెంకట మాధవిని ముక్కలుగా నరికి, కుక్కర్ లో ఉడికించి పొడి చేసి చెరువులో పారబోయటం దారుణమని, ఈ సంఘటనమానవత్వానికే మచ్చ అన్నారు. మానవ మృగం గురుమూర్తికి ఉరిశిక్ష వెయ్యాలన్నారు. మహిళల హత్య, అత్యాచారాలను ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారించి వెంటనే శిక్షలు వేయాలన్నారు. మహిళా నేరాల కేసులు నిందితులకు శిక్షలు పడటం లేదన్నారు. సాక్షాదారాలతో పోలీసులు నిరూపించలేక పోవటమే కారణమన్నారు. అందుకే మహిళ చట్టాలు, కేసులు అంటే నేరస్తులకు భయం లేకుండా పోయిందన్నారు. సాక్షాదారాలు కోర్టుకు సమర్పించడంలో పోలీసులు శ్రద్ధ పెట్టాలన్నారు. మహిళలను ముట్టుకుంటే చావు ఖాయమనే భయం కలగాలని అప్పుడే మహిళా నేరాలు తగ్గుతాయన్నారు. రాష్ట్రంలో పరువు హత్యలు అరికట్టాలన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం పిల్లలమర్రి లో కులాంతర వివాహం కారణంతో కృష్ణ అనే యువకుడిని చంపినట్లు వార్తలు వచ్చాయన్నారు. మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, పూర్తిస్థాయి సిబ్బందితో మహిళా పోలీస్ స్టేషన్ల సంఖ్య పెంచాలన్నారు. మహిళలపై నేరాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకొని పక్షంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, ప్రధాన కార్యదర్శి గీత, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు భూమిక, శిరీష, నాయకులు అంజనమ్మ, అలివేల, వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఈర్లదిన్నెలో రైతు సంబరాలు

నవతెలంగాణ పెబ్బేరు



పెబ్బేరు మండల పరిధిలోని ఈర్లదిన్నె గ్రామంలో మంగళవారం రాత్రి రైతులు సంబరాలు జరుపుకున్నారు. గ్రామం మొత్తంగా ప్రభుత్వం మంజూరు చేసిన నాలుగు పథకాలు 100శాతం అమలు కావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ ఆధ్వర్యంలో గ్రామంలో కోలాసంచా కాల్స్ సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల అమలు వంటి కార్యక్రమాలను గ్రామం మొత్తంగా అమలు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్, రవీందర్ నాయుడు, వేణుగోపాల్, శివకుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జాన్‌వెస్లీ ఎంపిక పట్ల నాయకుల హర్షం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ
- అమరచింతలో సంబరాలు.



నవతెలంగాణ- మదనాపురం

తెలంగాణ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ ఎంపిక కావడం పట్ల మదనా పురం మండల సీపీఐఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని అజ్జకొలు గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి రెడ్ సెల్యూట్ చేశారు.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి మనివర్ధన్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో జరిగిన మహాసభల్లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన అమరచింత పట్టణ నివాసి అయిన జాన్ వెస్లీని సిపిఎం పార్టీ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకట్ రాములు,అజ్జకోలు గ్రామం కార్యదర్శి మని వర్ధన్, సిపిఎం గ్రామ కమిటీ నాయకులు చెన్నయ్య, వెంకటేష్, చిరంజీవి, మాసన్న, లక్ష్మయ్య, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో సంబరాలు.

నవతెలంగాణ -ఆత్మకూరు.

అమరచింత మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైనటువంటి జాన్ వెస్లీకి రెడ్ సెల్యూట్ తెలియజేస్తూ బాణసంచా కాలుస్తూ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బి వెంకటేష్ ,ఆర్యన్ రమేష్ ,అజయ్,ఎస్ రాజులు,పార్టీ మండల నాయకులు రాఘవేంద్ర రవి బుచ్చన్న శ్యాంసుందర్ చంటి



విష్ణు, డి నరసింహ పి వెంకటేష్ రాఘవ తిరుమల శ్రీను అంజి పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల :సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి లో నిర్వహించారు. మహాసభలో నూతనంగా సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జాన్ వెస్లీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా వనపర్తి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఎంపిక కావడం పట్ల వీపనగండ్ల సీపీఐ(ఎం) కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తాలో బాణసంచాల కాలుస్తూ సంబరాలు నిర్వహించారు. మండల





కార్యదర్శి వర్గ సభ్యులు మురళి గ్రామ కార్యదర్శులు ఆశన్న ఈశ్వర్ సీనియర్ నాయకులు బాలస్వామి, సిహెచ్ వెంకటయ్య ,వెంకటేశ్వర గౌడ్, రామన్ గౌడ్ ,మిద్దె శీను, తిరుపతయ్య ,రాముడు, నవీన్, రామకృష్ణ, నరసింహ, పలువురు హర్షం చేశారు.

వీపనగండ్ల.:సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహా సభలు సంగారెడ్డి లో నిర్వహించారు. మహాసభలో నూతనంగా సీపీఐ(ఎం) రాష్ట్ర ఈ సభ్యులుగా వనపర్తి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఎంపిక కాయ్యారు. పట్ల జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రెడ్డి ,కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, ఎండి మహబూబ్ పాషా, ఎం కృష్ణయ్య ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

ఆత్మకూర్: అమరచింత మండల పరిధికి చెందిన జాన్ వెస్లీ, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. చిన్నప్పటి నుంచి ప్రజా సమస్యలపై ఉద్యమాల్లో పాల్గొంటూ సమస్యల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి మృతి, మృదు స్వభావిగా అమర చింత వాసులు పేర్కొంటున్నారు. జాన్‌వెస్లీ ఎంపికపై ఆత్మకూరు మండల సీపీఐ(ఎం) కార్యదర్శి ఎస్ రాజు అభినందనలు తెలిపారు.

వీపనగండ్ల : సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి లో నిర్వహించారు. మహాసభలో నూతనంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్‌వెస్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికైన నూతన కార్యదర్శికి ఉమ్మడి జిల్లా సిపిఎం నాయకులు మేకల ఆంజనేయులు,నరసింహ,ఈశ్వర్ అభినందనలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి : ఎస్పీ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మంగళవారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లాలోని డిఎస్పీలు సిఐలు అన్ని పోలీస్ స్టేషన్లో ఎస్ఐలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలుసుకొని చాలా కాలం నుండి పెండింగ్లో ఉన్న కేసులను, గ్రేవ్, నాన్గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్, రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్లు త్వరగా తెప్పించి కేసులను ఛేదించాలన్నారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేందుకు అవకాశం ఉన్నందున ప్రతి గ్రామాన్ని పోలీసు అధికారులు వారానికి ఒకసారి సందర్శించి పూర్తిస్థాయిలో నిఘ ఉంచాలన్నారు. గ్రామాలలో సమస్యలు సృష్టించే వారిని ముందుగానే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు . ఎక్కువమందితో పోలీసులు కాంట్రాక్టు ఉండడంవల్ల ముందస్తు సమాచారం తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు పరిధిలోని రోడ్డు ప్రమాదం జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని ఆయన సూచించారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి, ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ,ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన అన్నారు. గంజాయి అక్రమ రవాణా మట్కా, బెట్టింగులు ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని ఆయన సూచిం చారు. పోలీస్ స్టేషన్లకు కొత్తగా వచ్చిన సిబ్బందికి ప్రజల తో ఎలా మాట్లాడాలో ఎప్పుడైనా సమస్యలు తలెత్తి



నప్పుడు ప్రజలతో ఇలా వ్యవహరించాలో తెలుసుకునేలా వారికి స్వేచ్ఛను కల్పించాలని, తరచూ గ్రామాలను సందర్శించేలా చేసి విధుల పట్ల అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్బీ , డీఎస్పి ఉమా మహేశ్వర రావు, సైబర్ క్రైమ్ డీఎస్పీ, రత్నం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాల్ రెడ్డి, వనపర్తి సిఐ కృష్ణ, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సిఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ నరేష్, డిసిఆర్బి సిబ్బంది, ఐటీ కోర్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

బ్యాటరీలను అందజేత

పోలీసు అధికారులు సిబ్బంది ఉపయోగించే పోలీసు వాహనాలు యొక్క టైర్లు, బ్యాటరీలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అందజేశారు. మంగళవారం నాడు హైదరాబాద్ నుండి వచ్చిన స్పేర్ పార్ట్స్ టైర్లు, బ్యాటరీలను, టు వీలర్ కు ఫోర్ వీలర్ కు సంబంధించిన పనిముట్లను అందజేశారు . కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్ డిఎస్పి ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ కృష్ణ ,కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సిఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ,అప్పలనాయుడు ,ఎంటి విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

పైలేట్ ప్రాజెక్టు క్రింద పథకాలు మంజూరు

పెబ్బేరు :ఏకకాలంలో ప్రభుత్వ పథకాలు అమలు కావడంతో ప్రభుత్వానికి పెబ్బేరు మండలం ఈర్లదిన్నె రైతన్నలు జేజేలు పలికారు. గ్రామంలో రైతుభరోసా250ఎకరాలకు కింద ఎకరాకు రూ.6వేల జమరేషన్ కార్డు లు 15,ఆత్మీయ భరోసా 9,ఇందిరమ్మ ఇండ్లు 71, ఏకకాలం లో అయి నందుకు, సంతోషంతో, ఆనందోత్సాహాలతో,గ్రామ ప్రజలు, పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు టపాకులు కాల్చి,స్వీట్స్ పంచుకొని, తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ అన్న కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ హర్షవ్యక్తం చేశారు.జేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ నరసింహనాయుడు మాజీ సర్పంచ్ శివ కుమార్ రవీందర్ నాయుడు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల స్వామి, రాజశేఖర్ రెడ్డి పెంచలపాడు కార్యకర్తలు నరేష్, వేణు, లక్ష్మణ్ ,జయన్న, ఈర్లదిన్నె రైతులు తదితరులు పాల్గొన్నారు.

కారు బైక్ డి ఇద్దరికీ తీవ్ర గాయాలు

తాడూరు : కారు బైక్ డి ఇద్దరికీ తీవ్ర గాయాలు తాడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నాగర్ కర్నూల్ నుంచి కారు కల్వకుర్తి నుంచి బైక్ పై తాడూరుకు వస్తున్న అంబేద్కర్ విగ్రహం దగ్గర ఢీకొన్నాయి హెడ్ కానిస్టేబుల్ శేఖర్ వివరాల ప్రకారం బైక్ పై వస్తున్న యువకులకు తీవ్ర గాయాలు అయినాయి తాడూరు గ్రామానికి చెందిన ఎర్రోళ్ల రాజు వయసు 23 సంవత్సరాలు మేధాని పేట కృష్ణయ్య 24 సంవత్సరాలు వారిని నాగర్ కర్నూల్ ఏరియా హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు.

మందకృష్ణ మాదిగకు పద్మశ్రీఅవార్డు

నవతెలంగాణ- పెబ్బేరు

కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షనీయమని పెబ్బేరు మండల దళిత నాయకులు అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో విలేకరులతో దళిత నాయకులు మన్యం, రాజశేఖర్, పెద్దింటి వెంకటేష్, ఎద్దుల సాయినాథ్ లు మాట్లాడుతూ ప్రజాసేవకు పద్మశ్రీ అవార్డు వచ్చిందని, మందకృష్ణ మాదిగ ఈ రాష్ట్రంలో దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎంతో ఉందని మరో అంబేద్కర్ లా దళిత జాతుల కోసం 1994 సంవత్సరం నుంచి దండోరా ఉద్యమాన్ని స్థాపించి 40 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో దండోరా ఉద్యమం ద్వారా అనేక సంక్షేమ పథకాలు సాధించి ప్రజలకు అందించారని వారు అన్నారు, ఆరోగ్యశ్రీ వృద్ధులు, వితంతువులకు, వికలాంగులకు, పెన్షన్స్ తో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజలకు ఆయన చేసిన కృషి చరిత్రలో ఎంతో గొప్పగా చెప్పుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మందకృష్ణ మాదిగని కేంద్ర ప్రభుత్వం గుర్తించి అవార్డు ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, అవార్డు ప్రదాత మందకృష్ణ మాదిగకి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో దళిత నాయకులు రాజశేఖర్, పెద్దింటి వెంకటేష్, ఎద్దుల సాయినాథ్, మాలేపల్లి మన్నెం, మధు, గోపి బాబు, మొగులన్న ,సురేష్ బాబు,అశోక్ పాల్గొన్నారు.

మోడల్ కళాశాలలో ల్యాబ్ లను తనిఖీ

నవతెలంగాణ- పెబ్బేర్

తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్ ప్రయోగశాలలను, క్లాస్ లను వనపర్తి జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. .ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. నరేశ్ కుమార్ అధ్యాపకులు చిన్న గోపాల్ చిన్నయ్య ,డా బుచ్చయ్య., ఫకీరయ్య, వేణు,నర్సింహులు డానాగరాజు విజయలక్ష్మి మంగమ్మ, రమేశ్ ,గంగాధర్,నాగమణి పాల్గొన్నారు.

ఐమాస్ట్ లైట్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి



నవతెలంగాణ- పెబ్బేరు

ఐమాస్ట్ లైట్ల ఏర్పాటుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృషి చేశారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంగళవారం పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో కాంగ్రెస్ యువ నాయకులు వేణుగోపాల్, లక్ష్మణ్ నాయుడు గ్రామంలో ఐమాక్స్ లైట్స్, పోల్స్ కావాలని ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి దృష్టికి తీసుకుపోగా అని అడిగిన వెంటనే స్పందించి రెండు ఐమ్యాక్స్ లైట్లు, పోల్స్ పంపియడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డికి గ్రామ కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్, లక్ష్మణ్ నాయుడు, ఉప్పరి శ్రీను, కురుమూర్తి,తిరుపతి, బాలరాజు, భాస్కర్, నవీన్, గ్రామస్తులు, తెలిపారు.

నేటి నుంచి శ్రీ చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాలు







నవ తెలంగాణ పెబ్బేరు

భక్తుల కోరిన కోరికలు తీర్చే పెబ్బేరు పురపాలక కేంద్ర ఇలవేల్పు శ్రీ చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాలు బుధవారం నుండి ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించే ఉత్సవాలకు ఉమ్మడి పెబ్బేరు మండలం తో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారు. బుధవారం రాత్రి 7 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామి ఊరేగింపుతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. గురువారం మధ్యాహ్నం శ్రీ చౌడేశ్వరి దేవి గంగ స్నానం, అదే రోజు రాత్రి 11:30 గంటల నుండి తెల్లవారే వరకు అమ్మవారి పల్లకి సేవ, జ్యోతుల ఊరేగింపు నిర్వహిస్తారు. 31వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ఫిబ్రవరి ఒకటో తేదీ శనివారం రాత్రి 8 గంటల వరకు శ్రీ చిన్న చౌడేశ్వరి దేవి గుడి దగ్గర భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదారాలు స్వీకరించుట మొదలగు ఉత్సవ కార్యక్రమాలు జరుగుతాయి.

జాతర : చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా పెబ్బేరు పురపాలక కేంద్రంలో భారీ జాతర జరుగుతుంది. ఇప్పటికే అన్ని రకాల వ్యాపారా దుకాణాలు ఏర్పాటు చేశారు. నిర్వాహకులు పట్టణంలో రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. పెబ్బేరు పురపాలక ప్రజలకు ఇది పెద్ద పండుగగా చెప్పవచ్చు. మరి ముఖ్యంగా యాదవుల ఇంటి పండుగగా జరుపుకుంటారు. ప్రతి కుటుంబంలో యాదవులు ఇంటి ఆడపడుచులను పిలిపించుకొని చీర, సారెలు పెట్టడం ఆనవాయితీ. అమ్మవారి దర్శనానికి భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొంటారు.

క్రీడా పోటీలు : శ్రీ చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాలను పురస్కరించుకొని పెబ్బేరు పురపాలక కేంద్రంలో వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తారు. ఇప్పటికే బిపిఎల్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలు, పీపిఎల్ 15 ఎడిషన్ క్రికెట్ పోటీలు వారం రోజులపాటు నిర్వహించారు. 29న మండల స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. అదే రోజు అంతర్రాష్ట్ర అఖిలభారత ఒంగోలు జాతి వృషభ రాజుల బల ప్రదర్శన బండలాగుడు పోటీలను రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

వాహనాల దారి మళ్లింపు

చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాల సందర్భంగా వేలాదిగా పాల్గొనే భక్తుల సౌకర్యార్థం పెబ్బేరు నుండి వనపర్తి వెళ్లే రహదారి మార్గాన్ని దారి మళ్ళిస్తారు. పోలీసులు వాహనాలను పీజెపి కెనాల్, జర్నలిస్ట్ కాలనీ, సంత జరిగే స్థలం నుండి ప్రధాన రహదారి మీదుగా వాహనాల రాకపోకలు బుధవారం నుండి శనివారం వరకు సాగుతాయి. ఉత్సవాల సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com

ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



- డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివవర్మ

నవతెలంగాణ-తాడూర్

యువతను ఓటు బ్యాంకు రాజకీయాలకు తప్ప ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం ఉద్యోగాలు ఇచ్చేదాకా నిరుద్యోగ భృతి ఇవ్వాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శివవర్మ అన్నారు. సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల్లో ఆయన మాట్లాడుతూ యువజన సంఘం గత మూడేళ్ల రాజకీయ కార్యక్రమాల రిపోర్ట్ ప్రవేశ పెడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటిదాకా నిరుద్యోగులను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నారు. తప్ప ఉద్యోగాల భర్తీ చేసే విషయంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న పరిస్థితి నేడు తెలంగాణ రాష్ట్రంలో కనిపిస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం దొందు దొందుగానే వ్యవహరిస్తున్న పరిస్థితి ఉందన్నారు. విద్యార్థి యువజనుల త్యాగాల ఫలితంగానే ఏర్పడిన తెలంగాణలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక నేడు అడ్డమీది కూలీలుగా ఈ తెలంగాణ యువత పరిస్థితి ఉందన్నారు. ఓట్లు సీట్ల మీద ఉన్న ధ్యాస ఖాళీగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల్లో పోస్టులను భర్తీ చేయడంపైన వీరికి దాచే లేకుండా పోయింద న్నారు. ఈ మహాసభలో నిరుద్యోగ యువకుల పైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆ దిశగా ప్రభుత్వంపైన పోరాటాలు చేయాలని ఈ మహాసభలో పోరాట రూపకల్పన చేశారన్నారు.

'పదేళ్ళుగా ఒకే చోట పనిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి'

- తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు కార్మికులకు సైతం మూడేళ్లకు ఒకసారి బదిలీలు అవుతుండగా కొంతమంది ఉద్యోగులు బదిలీలు కాకుండా పదేళ్లపాటు ఒకే చోట పనిచేస్తున్నారని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 327 సబ్ డివిజన్ కోశాధికారి కేశవులు అన్నారు. మంగళవారం పట్టణంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. తప్పులు చేస్తూనే మళ్లీ 327 యూనియన్‌పై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దయ్యాలు వేదాలు వల్లిస్తే అవి దైవాలుగా మారిపోవన్నారు. ప్రతి 3 లేదా 4 సంవత్సరాలకు జిల్లాలోని ప్రతిఒక్క ఉద్యోగి ఆర్టిజన్ నుంచి ఎస్ఈ స్థాయి వరకు ట్రాన్స్‌ఫర్‌పై స్థానచలనం అయితుంటే కొందరికి మాత్రం వెసులుబాటు ఎందుకని చిత్తశుద్ధి ఉంటే రాఘవేందర్ గౌడ్ సీనియర్ అసిస్టెంట్, బాలకృష్ణయ్య సీనియర్ అసిస్టెంట్ ఆర్డర్లపైన విజిలెన్స్ ఎంక్వయిరీకి 1104 నాయకులు సిద్ధమా అని సవాల్ విసిరారు. వారు ఒకే స్థానంలో 10ఏళ్లుగా పనిచేస్తున్నది వాస్తవమా కాదా అన్నది ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ప్రతిసారి ట్రాన్స్‌ఫర్ అయి ఆర్డర్స్ మారుతున్నా వీళ్ళు ఫిజికల్‌గా మారటం లేదని, యదాస్థానాల్లో పనిచేస్తున్నది వాస్తవం కాదా అన్నారు. తాటాకు ఈతాకు గాలులకు ఊగిపోయే యూనియన్ కాదన్నారు. 327 యూనియన్ అంటే కార్మికుల సంక్షేమానికి అనునిత్యం పాటుపడే సంఘమని, క్రమశిక్షణకు మారుపేరన్నారు. విలేకరుల సమావేశంలో యూనియన్ నాయకులు యాకుబ్ బాబా, జాంగిర్, శివ తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కల్వకుర్తి

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని తోట పల్లి గ్రామానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఈ విషయం తెలు సుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘ వేందర్ రెడ్డి మంగళవారం గ్రామనికి చెందిన బంగారయ్య, మహేష్, నాగమ్మ కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు భరోసానిస్తూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వెంకటాపూర్ గ్రామనికి చెందిన మృతుడు మాయని నాగరాజు కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.5వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతు న్నా పోతుగంటి బాబు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజే శారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు దురదృష్టకరమని వారి కుటుంబాలకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాజేష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అనిల్ గౌడ్, సీని యర్ నాయకులు జైపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు బాలరాజు, సీనియర్ అనిల్, రాజశేఖర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీను, ఇస్తారి, శివ, రవి, అనిల్ కుమార్, సంతోష్ కుమార్, కిరణ్, శంకర్ నాయక్, పరమేష్, సంతోష్, సురేష్ నాయక్, శంకర్, మల్లేష్, మహేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి
- ఘనంగా అభయుడి రథోత్సవం



నవతెలంగాణ-ఊరుకొండ

నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి అంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు గత శనివారం నుంచి ప్రారంభమై అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి పూజలు.. రథోత్సవం.. పంచ సూక్తములతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి వేద పండితులు, దేవాలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని లాగుతూ ప్రారంభించారు. అదేవిధంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రథోత్సవంలో పాల్గొని రతాన్ని లాగారు.

బ్రహ్మోత్సవాల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..

మండలం ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆలయానికి చేరుకోగా.. దేవాలయ కమిటీ సభ్యులు, దేవాలయ సిబ్బంది పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మంగళవారం ఆంజనేయస్వామి రథోత్సవంలో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే తన అనుచరులతో వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి, దేవాయ కమిటీ సభ్యులు, ఆలయ ఈవో సత్యచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది, ప్రధాన అర్చకులు మహేష్ స్వామి, ముఖ్య అర్చకులు దత్తాత్రేయ శర్మ శ్రీను శర్మ, ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



అలివి మాఫియా నుంచి కార్మికుల విముక్తి



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

పెంట్లవెల్లి మండలం, మల్లేశ్వరం గ్రామంలో కృష్ణా నదిలో చేపలు పట్టడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దినకర్ అనే గుత్తేదారు నుంచి ఏడుగురు కార్మికులను నేషనల్ ఆదివాసీ సాలిడార్టీ కౌన్సిల్ ఆధ్వర్యంలో వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్ ముందు హాజరిచారు. కాగా ఆర్డీఓ విచారణ చేపట్టడంతో ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఇద్దరు అప్పలనాయుడు, పల్లిరాజు, తెలంగాణ నుంచి మహేష్, మహమ్మద్ హుసేన్, అనుజీవ్, చతీస్‌ఘడ్ నుంచి లాల్, బీహార్ నుంచి మాజీ నీ రెండు నెలల కింద తీసుకొచ్చి వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు. వీరికి ఇంత వరకు ఎలాంటి కూలి డబ్బులు ఇవ్వకుండా వేదించడంతో గుట్టు భయట పడింది. ఈ సందర్భంగా కనీస వేతన చట్టం 1948 ప్రకారం రెండు నెలల వారిగా కూలి డబ్బుల కింద అందరికీ కలిపి రూ.1,42,000 గుత్తేదారు కూలీలకు ఇవ్వాలని, అదేవిధంగా వెట్టిచాకిరి విముక్తి చట్టం 1976 ప్రకారం గుత్తేదారు దినకర్ మీద కేసు నమోదు చేశారు.

సాగునీరు మా హక్కు.. రిజర్వాయర్ మాకొద్దు

- కాలువ నీటికై పోరాడుతాం
- ఎన్నికలు వస్తేనే జోరుగా చర్చలు
- బల్మూరు రైతన్నల ఆందోళన



నవతెలంగాణ-బల్మూరు

మండల కేంద్రం బల్మూరులోని ఊర చెరువును ఉమా మహేశ్వర రిజర్వాయర్ నిర్మాణానికి ప్రధాన స్థలంగా కేటాయిస్తూ, అటు నల్లచెరువు, నల్లబండ గుట్టను కలుపుతూ 2.5టీఎంసీల సామర్థ్యంతో సర్వేలు నిర్వహిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్లుగా రిజర్వాయర్ నిర్మాణం పట్ల చర్చలు కొనసాగుతున్నాయని చుట్టు పక్కల గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన పదేండ్లలో మొదట మండల పరిధిలోని మైలారం గుట్టను ప్రధాన స్థలంగా భావిస్తూ గుడిబండ చెన్నకేశవ దేవాలయం వరకు దాదాపు మూడు కిలోమీటర్ల మేర 2.9టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణానికి సర్వేలు నిర్వహించారని రైతులు తెలిపారు. అక్కడ కాదని మండల కేంద్రం బల్మూరును రెండో డిజైన్‌గా అంటూ రిజర్వాయర్ నిర్మిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని బల్మూరు రైతులు తీవ్ర ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు. కేవలం బల్మూరు రైతుల భూములు మాత్రమే రిజర్వాయర్ నిర్మాణంలో పోతున్నాయని, ఈ ప్రాజెక్టు అడ్డుకుంటామని కాలువల ద్వారా సాగునీరు సాధించుకునేందుకు పోరాడుతామని బల్మూరు రైతులు ప్రతిజ్ఞ చేస్తున్నారు. మా భూములు కోల్పోయి మేము భూమిలేని వారమై ఎవరికో పారే నీళ్లకు మేము ఎందుకు బలి కావాలని ప్రశ్నిస్తున్నారు. సాగునీళ్లను కాలువల ద్వారా అందించి చెరువులు నింపాలని కోరుతున్నామని తెలిపారు. రిజర్వాయర్‌ను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని మండల కేంద్రంలోని రైతులు తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కూడా ఎన్నికలు ఏమైనా సరే వస్తున్నాయంటే రిజర్వాయర్ చర్చను ముందుకు తెస్తున్నారని రైతులు ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు ద్వారా బల్మూరు ఊరు ఉండదని మేము రిజర్వాయర్ నిర్మాణాన్ని అడ్డుకుంటామని ఒకవర్గం వారు చెబుతుండగా మరొకరు మీ హయాంలోనే రిజర్వాయర్ అనుమతులు వచ్చాయని మీదే తప్పని మరొకరు.. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇప్పటినుండే రాజకీయ సత్తా చాటుకునేందుకు సిద్ధమవుతున్నారని మరికొందరు యువకులు విమర్శిస్తున్నారు.సాగునీరును కాలుల ద్వారా సాధించుకునేందుకు హక్కుగా తాము పోరాడుతామంటూ రిజర్వాయర్ మాకు వద్దు అంటూ వ్యతిరేకిస్తామని మండల కేంద్రంలోని రైతులు గట్టిగానే చెబుతున్నారు.

రిజర్వాయర్ అడ్డుకుంటామంటే అడ్డుకుంటాం..



అసలు మాకు ఏ నీళ్ల వద్దు.. ఎట్లో గట్ల.. ఇట్లనే ఉంటం. రైతులందరం తలా వెయ్యి రూపాయలైనా వేసుకొని కోర్టుకు పోతాం. రిజర్వాయర్ ఆపే వరకు పోరాడుతం.ఆ.. కాలువ నీళ్లయితే కొంచెం భూమే పోతది దానికైతే సరే గాని.. రిజర్వాయర్ అంటే అసలు ఒప్పుకోం.

– నల్లవెల్లి లక్ష్మయ్య, రైతు బల్మూరు.

సాగు నీళ్లొస్తయంటె కాల్వలొస్తయనుకున్నం..



పక్కన తుమ్మనపేట, గట్టుతుమ్మెన్, చెన్నారం, గోదల్ ఊర్లల్ల వచ్చినట్టు కాల్వనీళ్లు వస్తయనుకున్న. ఇదేంది మొత్తానికే మా భూములు పోతయంట. గట్లయితె ఏ రిజర్వాయరొద్దు. అసలే వద్దు.. మా భూములు పోతే మేమెందుకు..? ఒప్పుకోమంటే ఒప్పుకోం.. ఎంతవరకైనా కొట్లాడుతాం. కాలువ నీళ్లకు కూడా పోరాడుతాం. అంతట నీళ్ళు వచ్చి మాకెందుకు రావు..? కాలువ నీళ్ళే కావాలె.. భూములు పోగొట్టే రిజర్వాయర్ వద్దు అంతే..!

– తగిలి తిరుపతయ్య, రైతు బల్మూరు.

'ఎత్తిపోతల ద్వారా సాగునీళ్లు వస్తాయంట.. కుంటలు చెరువులు ఊర చెరువులు, పెద్ద చెరువులు గొలుసు కట్టు చెరువులు నీళ్లతో నిండుతయంట.. ఇగ అప్పుడు వ్యవసాయానికి సాగునీళ్ళ బాధ ఉండదు.. ఏడాదిలో మూడు.. నాలుగు పంటలు పండియ్యొచ్చంట.. అంటూ గత 25, 30 ఏళ్ల నాటి.. సాగునీళ్లు లేని గ్రామాల్లో రైతులు ముచ్చటించుకునే వారట. ఇప్పుడు 40, 50 ఏళ్లకు వచ్చిన వారు రిజర్వాయర్ నిర్మిస్తారు అంటే.. మా పొలాలకు సరిపడ సాగునీరు వస్తదనుకున్నం కానీ.. ఆ ప్రాజెక్టు మా భూముల్లో నిర్మిస్తారంటే.. మా భూములు పోతున్నాయి అంటే.. గతంలో ముచ్చట పడింది కాస్త ఇప్పుడు ముచ్చెమటలు పట్టిస్తున్నాయని రిజర్వాయర్ నిర్మాణం పట్ల బల్మూరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న కథనం' నవ తెలంగాణలో..

చెంచుగూడెంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-బల్మూరు

మండల పరిధిలోని చెంచుగూడెం గ్రామంలో కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం పక్కా భవనమా అద్దె భవనమా అని తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వస్తున్న లబ్ధిదారులు చిన్నారుల వివరాలను, పోషకాహారం అందిస్తున్న వివరాలను అంగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారులను, గర్భిణీలు, బాలింతలను పలకరించారు. అనంతరం గ్రామంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులను తరగతి గదిలో చదువు ఎలా చదువుతున్నారని తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని విద్యార్థినిలకు ఎలాంటి సమస్యలు రాకుండా సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మారుమూల గ్రామంలో ఉన్న చెంచు గూడెంలో బాలికల ఉన్నత పాఠశాలను ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలని, అనారోగ్యాలకు గురైనట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి బాగు చేయాలని సూచించారు. పాఠశాల సిబ్బంది వివరాలను, నైట్ డ్యూటీకి సంబంధించిన సిబ్బందిని జాగ్రత్తగా ఉండేలా సూచించారు. ఆయన వెంట తహసిల్దారు శ్రీకాంత్, అంగన్వాడీ సీడీపీఓ దమయంతి, కో-ఆర్డినేటర్ పార్వతి, టీచర్ పోచమ్మ, అధికారులు, సిబ్బంది ఉన్నారు.



ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేవీఎన్.రెడ్డి

నవతెలంగాణ-వంగూరు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎస్.రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో పాఠశాల యాజమాన్యం వాటర్ ట్యాంక్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని కేవీఎస్.రెడ్డి దృష్టికి తీసుకురాగ వెంటనే పాఠశాల యాజమాన్యానికి తన వంతు సాయంగా ఇప్పిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం పెద్ద వాటర్ ట్యాంక్‌ను పంపించారు. అడిగిన వెంటనే వాటర్ ట్యాంక్ ఇప్పించినందుకు పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. పాల్గొన్న వారిలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నర్మదా జనార్దన్, టౌన్ అధ్యక్షుడు గఫుర్, సురేష్, రమేష్, నరేందర్, అన్వర్, శివుడు, సత్యం, ఆనంద్, వినోద్, శ్రీను, జహంగీర్, కృష్ణయ్య, రాఘవేందర్, నందు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

జననేత తలసాని అనిల్ రెడ్డి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని ఊర్కొండపేట శ్రీ పబ్బతి అభయ ఆంజనేయస్వామి రథోత్సవంలో భాగంగా జననేత.. పేద ప్రజల ఆపద్బాంధవుడు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, శ్రీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, గుడి మెంబర్ దార బంగారయ్య, రమేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ ఇప్పపహాడ్ గ్రామ అధ్యక్షులు జెట్టి హరికృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేరుశనగకు మద్ధతు ధర రూ.10వేలు ఇవ్వాలి

- తెలంగాణ రైతు సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వేరుశనగ పంట క్వింటాలకు రూ.10వేలు మద్దతు ధర ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రవితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్‌లో రైతులతో మాట్లాడుతూ మద్దతు ధరల గురించి తెలుసుకోగా రూ.6,359 ఎక్కువ ధర, రూ.4,683 తక్కువ ధర వచ్చిందని రైతులు తెలిపారు. జిల్లాలో వేరుశనగ పంట అధికంగా సాగుతున్నందున జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్లలో వ్యాపారులు సిండికేట్ అయ్యి వేరుశనగ పండించిన రైతులకు మద్దతు ధర రాకుండా చూస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.వేరుశనగ సాగు చేసే సమయంలో క్వింటాలు విత్తనాలు రూ.12వేలు నుంచి రూ.14వేల అమ్మిన వ్యాపారులు చివరికి పంట చేతికి వచ్చేసరికి క్వింటాలు రూ.4వేలు, 5వేలు, 6వేలలోపే కొనుగోలు చేస్తున్నారని మద్దతు ధర రూ.7,200 ఉన్నా కూడా జిల్లాలో ఎక్కడ కూడా మద్దతు ధర అమలు కావడం లేదన్నారు. తక్షణమే జిల్లా మార్కెటింగ్ అధికారులు జోక్యం చేసుకొని కనీసం మద్దతు ధర రూ.7,200 అమలు చేయాలని అధికారులను కోరారు. కమిషన్ సైతం రెండు రూపాయలే తీసుకోవాల్సి ఉండగా కమిషన్ ఏజెంట్లు తమకు తోచిన విధంగా ఐదు రూపాయల నుంచి ఆరు రూపాయల వరకు తీసుకుంటున్న తమకేం పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే జిల్లా వ్యాప్తంగా అన్ని మార్కెట్లలో మద్దతు ధర రూ.7,200 అయినా దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులను, మార్కెట్ అధికారులను కోరారు. సోమవారం అచ్చంపేట మార్కెట్‌లో జరిగిన గొడవకు రైతులు కాకుండా ఇతరుల జోక్యం వల్లనే జరిగిందన్నారు. రైతులు ఏనాడు దాడులు చేయలేదని శాంతియుత వాతావరణంలో ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. తప్ప వ్యక్తిగత హింసకు ఏనాడు పాల్పడలేదన్నారు. దీనిని మార్కెటింగ్ అధికారులు, ప్రజలు, అధికారులు గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, శివ, రాములు, సురేష్, సుభాష్, రైతులు తాళ్లపల్లి శివయ్య, తిరుపతయ్య మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ రైతులకు ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేశా నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు మార్కెట్‌ను సందర్శించారు. సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. సంఘటనపై తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు శివకుమార్, ఎండి.సయ్యద్, వాల్‌సింగ్, రైతులు కృష్ణ, రెడ్యా నాయక్, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఫిజిక్స్ ఉపాధ్యాయ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పీజీటీ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయ పోస్టు ఖాళీగా ఉన్నది. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్సీ, బీఈడీ కెమిస్ట్రీ, లేదా ఎంఎస్సీ, బీఈడీ ఫిజిక్స్ చేసిన అభ్యర్థులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గొడవలను ప్రోత్సహిస్తున్నాడు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్

నవతెలంగాణ-అచ్చంపేట

భారత రాష్ట్ర సమితి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గొడవలను ప్రోత్సహిస్తూ ఉసిగొలుపుతున్నాడని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్ ఆరోపించారు. అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అచ్చంపేట మార్కెట్ యార్డులో జరిగిన సంఘటనలో బీఆర్ఎస్ నాయకులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎక్కడ లేని విధంగా వేరుశనగ పంటకు అధిక ధర చెల్లిస్తూ కమిషన్‌దారులు కొనుగోలు చేస్తున్నారని, కానీ కావాలని ఉద్దేశపూర్వకంగా కొందరు బీఆర్ఎస్ నాయకులు గొడవ సృష్టించి, చైర్మన్ భర్త అంతటి మల్లేష్‌పై, మార్కెట్ కార్యదర్శిపై దాడి చేశారని ఆరోపించారు. గిట్టుబాటు ధర లభించకపోతే శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసే హక్కు రైతులకు ఉంది. మార్కెట్ యార్డులో పంటలకు కొనుగోలుపైన రాజకీయం చేయడం తగదన్నారు. ఫర్నిచర్ ధ్వంసం చేయడం, జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులకు నష్టం కలగకుండా ప్రజాపాలన లక్ష్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తన అనుచరులకు సంకేతాలు ఇస్తూ.. ఘర్షణ వాతావరణం సృష్టించడం సిగ్గుచేటన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అధికంగా అచ్చంపేట మార్కెట్ యార్డులోని నీరసంగా క్వింటాల్ ధర రూపాయలకు కొనుగోలు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. వీడియోలు, ఫోటోల ఆధారంగా చర్యలు తీసుకుంటారన్నారు. పట్టణంలోని భ్రమరాంబ దేవాలయ ఉత్సవాల్లో కూడా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఉద్దేశపూర్వకంగా గొడవలకు దారి తీసాడన్నారు. భవిష్యత్తు కాలంలో పంటల కొనుగోలు పైన ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కట్ట అనంతరెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహారావు, నరసయ్య యాదవ్, రఫీ ఉన్నారు.



తాడూరు : కాంగ్రెస్ నాయకుడు అంతటి మల్లేష్‌పై జరిగిన దాడి హేయమైన చర్య ఇట్టి దాడిని జిల్లా కాంగ్రెస్ కమిటీ నాగర్‌కర్నూల్ జిల్లా తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్ న్యాయవాది మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దళిత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ భర్త అంతటి మల్లేష్‌పై సోమవారం కొంతమంది బీఆర్ఎస్‌కు చెందిన వ్యక్తులు రైతుల ముసుగులో ఉద్దేశపూర్వకంగా అకారణంగా మల్లేష్‌పై దాడి చేసి గాయపరిచిన వ్యక్తులు ఎటువంటి వారైనా వదలకుండా చట్టపరంగా శిక్షించాలన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అతని ముఖ్య అనుచరులపైన ఇటువంటి దాడులకు పాల్పడడం పిరికిపంద చర్య అని పేర్కొన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సంతోష్

నవతెలంగాణ-వెల్దండ

ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభలలో నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలానికి చెందిన పీడీఎస్‌యూ యూత్ విద్యార్థి నాయకుడు సంతోష్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ యూనివర్సిటీ సమస్యల పైన, విద్యార్థుల సమస్యల పైన నిరంతరం పోరాటం కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు.



వ్యక్తిగత సమాచారం ఎవరికీ ఇవ్వొద్దు : ఎస్సై

నవతెలంగాణ-బిజినేపల్లి

ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వొద్దని ఎస్సై కే.శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం కమ్యూనిటీ పోలిసింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్ వ్యవస్థ వచ్చిన తర్వాత సైబర్ దొంగల దోపిడీ పెరిగిందన్నారు. బ్యాంక్ నుంచి ఫోన్ చేశామని, మీకు బహుమతులు వచ్చాయని లేదా వివిధ రకాలుగా ఫోన్ చేసి మభ్యపెట్టి వ్యక్తిగత సమాచారం తీసుకొని దోచుకుంటున్నారన్నారు. ప్రతీ ఒక్కరు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరికైనా ఇలాంటి ఫోన్ కాల్స్ వస్తే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోలీసు సిబ్బంది ఆంజనేయులు,ఏఎస్ఐలు శ్రీనివాసులు,సయ్యద్ అలీ, రవి నాయక్‌ఉన్నారు.



నిందితునికి ఏడేళ్ల జైలు శిక్ష
రూ.20,200 జరిమానా : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ అమ్మాయిని కొట్టి, వేధించిన తెలుగు వంశీ ఏ చింటూ తండ్రి నర్సిములు (24) కన్మనూరు గ్రామం, మరికల్ మండలానికి చెందిన వ్యక్తిపై నేర నిరూపణ అయినందున ఏడు సంవత్సరాల జైలు శిక్ష తో పాటు రూ. 20,200ల జరిమాన విధించి నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జ్, అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ వింధ్య నాయక్ మంగళవారం తీర్పు వెలువరించినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఫిర్యాదు దారుడు తిమ్మప్ప తండ్రి ఎలప్ప తన రెండవ కూతురు మహబూబ్ నగర్ కాలేజీలో చదువు కుంటున్నపుడు నిందితుడు తమ రెండో అమ్మాయితో చనువుగా ఉండి స్నేహం చేసి ప్రేమ పేరుతో వేధించి, ఎవరితోనైన మాట్లాడితే చంపేస్తానని బెదిరించి ఇంతకు ముందు తీసుకున్న ఫోటోలను ఊర్లో అందరికీ చూపిస్తానని, సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించి, కోచింగ్ సెంటర్ వద్ద, పిల్లలమర్రి దగ్గర బస్టాండ్ లో మూడు చోట్ల కొట్టి వేధించాడు. మా అమ్మాయి సెలవుల్లో 13 -9 -2017 నాడు ఇంటికి వచ్చి అర్ధరాత్రి అందరు నిద్రిస్తున్న సమయంలో పంట పొలానికి తెచ్చిన పురుగుల మందు తాగగా గమనించిన మేము వెంటనే మహబూబ్ నగర్ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా వైద్యం అందిస్తున్న సమయంలో తమ కూతురు చనిపోవడం జరిగిందని, తమ కూతురు చనిపోవడానికి కారణమైన వ్యక్తిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అప్పటి మరికల్ ఎస్సై జములప్పకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ కేసు నమోదు చేసి, అప్పటి సీఐ శ్రీకాంత్ రెడ్డి ఇన్వెస్టిగేషన్ చేయగా, సీఐ రామ్ లాల్ కోర్టులో చార్జీ వేయగా, ప్రస్తుత సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ రాముల ఆదేశాల మేరకు.. ఏఎస్ఐ కోర్టు లైజనింగ్ అధికారి కృష్ణయ్య గౌడ్, సీడీఓ లు వీరప్ప, హన్మంతు, శ్రీధర్ లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మేను శ్రీ కోర్టులో వాదనలు వినిపించగా అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ వింధ్య నాయక్ నిందితుని పై మంగళవారం తీర్పు వెలువరించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీసు అధికారులను, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను, కోర్టు లైజనింగ్ అధికారి, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళలను, అమ్మాయిలను, పిల్లలను వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

తల్లిని, తమ్ముని కొట్టిన కేసులో ..
వ్యక్తి రిమాండ్ : ఎస్ఐ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో చెన్నారం కిష్టమ్మకు ఇద్దరు కొడుకులు పెద్ద కొడుకు బసిరెడ్డి, చిన్న కొడుకు నారాయణరెడ్డి, ఇద్దరి భూమిని పెద్దకొడుకు బసి రెడ్డి సొంతంగా వ్యవసాయం చేసుకుంటుండగా తమ్మునికి తెలవకుండా భూమిని కుదువ పెట్టి డబ్బులు తెచ్చుకొని వారికి భూమి ఇవ్వకుండా ఇద్దరిని భయపెట్టి భూమి మొత్తం తను ఒక్కడే తీసుకుందామని తేదీ 25 -1-2025న అన్న బసిరెడ్డి, తమ్ముని, తల్లిని కొట్టగా రక్త గాయాలయ్యాయి. తల్లి కాలు విరిగినందున తమ్ముడు నారాయణరెడ్డి ఫిర్యాదు మేరకు.. దామరగిద్ద ఎస్సై రాజుకు వివరాలు తెలుపగా కేసు నమోదు చేసిన ఎస్సై రాజు బసిరెడ్డిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

రోడ్డు నిబంధనలపై అవగాహన ఉండాలి

- సీఐ రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ- మరికల్

రోడ్డు నిబంధనలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సీఐ రాజేందర్ రెడ్డి అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరికల్ పట్టణంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు, రోడ్డు భద్రత నియమాలు, మహిళల రక్షణ చట్టాల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాలు, ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ , మాటలు నమ్మవద్దు, సెల్ ఫోన్ వల్ల ఏర్పడే అనార్ధాలపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ రాములు మాట్లాడుతూ మరికల్ పరిధిలో మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థులు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై శ్రద్ధ వహించాలని తెలిపారు. చదువుకోవడంతో భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతలపై సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని, సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉందని, దానికి అలవాటు పడి బానిసలు కావద్దు అన్నారు. విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే, అవహే ళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని , సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. అలాగే మీ ఇండ్లలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తల్లిదండ్రులకు విద్యార్థులు సూచించాలని, ప్రతి ఒక్కరిచే రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఉపాధ్యాయులు గంగమ్మ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటకొండ - అప్పక్‌పల్లి ..
రోడ్డు పనులను ప్రారంభించాలి

- సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ నాయకులు

నవతెలంగాణ - నారాయణపేట

కోటకొండ - అప్పక్‌పల్లి రోడ్డు పనులను ప్రారంభించాలని సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ నాయకులు కోరారు. నారాయణపేట మండలం కోటకొండ గ్రామం నుంచి అప్పక్ పల్లి గ్రామం వరకు నిర్మాణంలో ఉన్న బీటీ రోడ్డు పనులను కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిలిపివేయడంతో కోటకొండ నుంచి నారాయణపేటకు వచ్చే గ్రామ ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారిందని, రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, కోటకొండ మాజీ సర్పంచ్ జయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సునీత, జిల్లా నాయకులు యాదగిరి, డివిజన్ నాయకులు హాజీ మల్లంగ్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు..గురుకుల విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ - ధన్వాడ

బుధవారం నుంచి ఈ నెల 31వరకు మెదక్ జిల్లా తూప్రాన్ ఒలంపిక్ ఇంటర్నేషనల్ పాఠశాలలో లో జరిగే 68వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య సాఫ్ట్ బాల్ 14 సంవత్సరాలలోపు బాల,బాలికల పోటీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాలుర జట్టు తరపున పాల్గొనుటకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న సైదులు, కార్తీక్ , అభిరామ్, వెంకటేష్‌లు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , సాంబయ్య నాయక్ , పీడీ డాక్టర్ రామ్మోహన్ , పీఈటీ ఆంజనేయులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



భూసేకరణ పనుల్లో వేగం పెంచాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవ తెలంగాణ - నారాయణపేట

భూసేకరణ కార్యాలయ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో పేట జిల్లాలో భూసేకరణ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హలులో భీమా ప్రాజెక్టు, కోయిల్ సాగర్ ప్రాజెక్టు, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులపై ఆయా శాఖల అధి కారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. భీమా ప్రాజెక్టు కు సంబంధించి జిల్లాలోని మక్తల్, మాగ నూర్, కృష్ణా మండలాల్లో పెండింగ్ లో ఉన్న 45.34 ఎకరాలకు అవార్డు పాస్ అయినందున వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని, ఆయా మండలాల తహసీల్దార్‌లను కలెక్టర్ ఆదేశించారు. 28.56 ఎకరాలకు నష్ట పరిహారం డబ్బు ఎస్.డీ.సీ ఖాతాలో జమ అయిందని, దీనిపై కేసు కూడా నడుస్తోందని ఎస్డీసి కలెక్టర్‌కు తెలిపారు. 74.61 ఎకరాలకు సంబంధించిన నష్ట పరిహారం డబ్బు కోర్టులో డిపాజిట్ చేసినట్లు ఎస్డీసీ (ఆర్డీవో) తెలిపారు. జిల్లా జడ్జిని సంప్రదించి వివరాలు తీసుకుంటామని ఆర్డీవో రామచందర్ నాయక్, నీటి పారుదల శాఖ ఎస్.ఈ. శ్రీధర్ కలెక్టర్‌కు తెలిపారు. ఇదే కాకుండా భీమా ప్రాజెక్టు కింద ఇంకా 16.16 ఎకరాల భూసేకరణ వివిధ దశలలో పెండింగ్‌లో ఉందని, అవార్డు పాస్ కాలేదని వారు తెలిపారు. నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద మక్తల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలలో 550 ఎకరాల భూసేకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్‌కు సంబంధించి జూరాల పరిధిలో ముంపు ప్రభావిత అనుగొండ, అంకె న్ పల్లి, దాదన్ పల్లి, సంగం బండ జలాశయం పరిధి లో ముంపు ప్రభావిత ఉజ్జలి, గార్ల పల్లి, సంగం బండ గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వీటితో పాటు భూత్పూర్, నేరేడుగామ్ ముంపు ప్రభావిత గ్రామాల సమస్యల పరిష్కారానికీ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోనుందని కలెక్టర్ తెలిపారు. అయితే సమావేశ ప్రారంభంలో ఎస్డీసీ అధికారులు భూసేకరణకి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను తనకు ఇవ్వక పోవడంపై, సమావేశంలో ఫైల్స్ ఏమీ లేవని అధికారులు జవాబు ఇవ్వడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి భూ సేకరణ కార్యాలయ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు భూ సేకరణకు సంబంధించిన సమగ్ర వివరాలు, పూర్తిస్థాయి ఫైల్స్ తో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఏమీ లేకుండా, వివరాలు ఇవ్వకుండా సమావేశానికి ఎందుకు వస్తారని నిలదీశారు. మరోసారి ఇది పునరావృతం కాకుండా ముందస్తుగా సమగ్ర వివరాలు, జాబితాల తో సమావేశానికి రావాలని సూచించారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల, ఆర్డీవో రామచందర్ నాయక్, మక్తల్ సర్కిల్ ఎస్.ఈ శ్రీధర్, మహబూబ్ నగర్ సర్కిల్ ఎస్.ఈ చక్ర ధరం, పీఆర్ ఈఈ హీర్యా నాయక్, ఎస్డిసి కార్యాలయ అధికారులు, మక్తల్, మాగనూర్, కృష్ణ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.



శిథిలావస్థలో ప్రాథమిక పాఠశాలలు

- ఊడిపోతున్న పైకప్పు పెచ్చులు
- భయాందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు
- నూతన భవన నిర్మాణానికి నివేదిక పంపించిన ఉపాధ్యాయులు
- మంజూరు కోసం ఎదురుచూపులు





నవతెలంగాణ - క్రిష్ణా

మండలంలోని గురజాల, కృష్ణ గ్రామంలోని ఎన్నో సంవత్సరాల కింద నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు శిథిలావస్థకు చేరాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో ఊహించని స్థితికి చేరుకున్నాయి. రోజురోజుకు పాఠశాల పై కప్పు పెచ్చులుడుతూ విద్యార్థులపై పడుతున్న జిల్లా యంత్రాంగం మాత్రం పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వర్షాకాలంలో భారీ వర్షాలకు శిథిలవస్థకు చేరిన ఈ పాఠశాలల స్వయంగా జిల్లా ఉన్నతాధికారులతో పాటు జిల్లా ట్రైనీ కలెక్టర్ పరిశీలించి కొత్త భవనానికి నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించి ఆరు నెలలు కావస్తున్న ఈ శిథిలవస్థలో ఉన్న పాఠశాలలను పూర్తి వివరాలు కలెక్టర్లకు అందజేశారు. ప్రమాదకరంగా ఉన్న గదుల్లో పాటలు బోధించకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్నా పాఠశాలలకు నూతన భవనాలను నిర్మాణం చేయడానికి ఆదేశాలు జారీ చేయకపోవడంతో ప్రమాదాలు జరిగాకనే పర్మిషన్ ఇస్తారా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులను పాఠశాలకు పంపాలంటేనే భయం వేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా ర్థులబడికి రావాలంటేనే జంకుతున్నారు. దీంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. పాఠశాల గదిలో బోధించాలంటనే ఉపాధ్యాయులు వణుకుతున్నారు. ఎప్పుడు పైకప్పు మీద పడుతుందోనని భయభ్రా ంతులకు గురవుతున్న పరిస్థితి. దీంతో తప్పని పరిస్థి తుల్లో పాఠశాల ఆవరణంలోని చెట్టు కింద అక్కడ క్కడ విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నట్లు ఉపాధ్యా యులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టు కొని వెంటనే నూతన పాఠశాల భవన నిర్మాణానికి ఆదేశాలిచ్చి పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కోటకొండ పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్యాధికారిని డీఎంహెచ్ డా.కే.సౌభాగ్య లక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించిన అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో మందులు ఉన్నాయా లేదా అంటూ అందరూ అందుబాటులో ఉంటున్నారా లేదా అని, పూర్తి సమాచారం తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలు వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేటట్టు చూడాలని సూచించారు. అనంతరం ఓపి రోగులతో మాట్లాడారు. సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటున్నారా మందులు అన్ని ఇస్తున్నారా అని తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఏవైనా మందుల సమస్యలు ఉన్న పై అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని, రికార్డులలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతిభ భారతి, ఫార్మసిస్ట్ వెంకటేష్, స్టాఫ్ నర్స్ పరమేశ్వరి, డిఈఓ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ - నారాయణపేట /ధన్వాడ

ఫిబ్రవరి 4,5 తేదీలలో భద్రాచలం బత్తులనగర్ (శుభం ఫంక్షన్ హాల్) లో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌నూ జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ దామరగిద్ద మండల అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. నారాయణపేట జిల్లా, దామరగిద్ద మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ రాష్ట్ర కౌన్సిల్ కు సంబంధించిన వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన అనే పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేస్తామని విద్యా రంగానికి 17 శాతం నిధులను కేటాయిస్తామని చెప్పి విద్య రంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని అన్నారు. ఒకపక్క ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకుండా కనీసం మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టడడం లేదని అన్నారు.ప్రభుత్వ విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో విఫలమవుతున్నాయని అన్నారు. ప్రైవేట్ కార్పొ రేట్ విద్యా సంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఫిబ్రవరి 4,5 తేదీలలో భద్రాచలంలో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌నూ జయప్రదం చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ నాయకులు ధన్వాడ మండల కేంద్రంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో రాష్ట్ర కౌన్సిల్‌కు సంబంధించిన వాల్ పోస్టర్స్ విడుదల చేశారు. ఆయా కార్యక్రమాలలో పీడీఎస్‌యూ మండల నాయకులు అనిత, మహిపాల్‌తో పాటు కాలేజ్ కమిటీ నాయకులు నవీన్, అశోక్, ప్రవీణ్, ప్రసాద్, వెను, అఖిల, అను రాధ, అంజలి, ముస్కాన్ బేగం, అనిత, మహిపాల్, పీడీఎస్‌యూ ధన్వాడ మండల అధ్యక్షులు మహేష్, మండల నాయకులు సురేష్ ,పరుశురాం , సంతోష్ ,ప్రవీణ్ , రమేష్, కృష్ణమూర్తి, కాలేజీ కమిటీ నాయ కులు శివ, సంధ్య, మాధవి, శైలజ , స్వాతి, కురుమూర్తి,శ్రీకాంత్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.





లింగవివక్ష చూయించరాదు : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ - నారాయణపేట

ఆడ శిశువుల పట్ల ఎవరూ కూడా లింగ వివక్ష చూపరాదని డీఎంహెచ్ఓ డాక్టర్ కె. సౌభాగ్యలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం జిల్లా సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా PC&PNDT లో భాగంగా Sex- Ratio (0-6 Years Children)పై చర్చించారు. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్వో డాక్టర్ కె. సౌభాగ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ ఆడ శిశువుల పట్ల ఎవరూ కూడా లింగ వివక్ష చూపరాదని, అదేవిధంగా ఎవరైన ఆడ శిశువుల లింగా నిర్ధారణపై అడిగినట్లయితే కఠినంగా వ్యవహరిస్తూ పీసీ అండ్ పీఎన్‌డీటీ ఆక్ట్ 1994 ప్రకారం చర్యలుంటాయని తెలిపారు. మేనరికపు వివాహం వలన లోపాలతో ఉన్న గర్భాస్థ శిశువు ఆరోగ్య సమస్యలతో కూడిన అంశాలను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరి పరిస్థితులలో మాత్రమే అబార్షన్ చేయవలసి వస్తుందే అంతే కాని ఒక ఆడపిల్ల ఉందని మరోక ఆడ పిల్ల పుడుతుందని అనుమానించి అబార్షన్ చేయించుకోవడం నేరమని అన్నారు. డా. అమిత కుమారి గైనకాలజిస్ట్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ముఖ్యంగా మొదట ఆడపిల్ల పుట్టిన గర్భిణి తన రెండవ కాన్పు సమయంలో లింగ నిర్ధారణ కై అడిగితే అలా చేయటం తప్పని, ఇలాంటి వాటికి ఎవరైన పాల్పడితే పీసీ అండ్ పీఎన్‌డీటీ ప్రకారం శిక్షార్హులు అవుతారని తెలిపారు. సోషల్ వర్కర్ హాజమ్మ మాట్లాడుతూ అడ పిల్లలకు మగవారితో సమాన గౌరవం ఇవ్వాలని, స్త్రీలకు జరిగే వివిధ లీగల్ సమస్యలను పోలిస్ స్టేషన్ కు వెళ్లి కేసులు వేయకుండా సఖీ సెంటర్‌కు పంపి వారి సమస్యలను పరిస్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. శైలజ, డా.అమిత గైనకాలజిస్ట్, డా. మహేంద్ర వర్మ, పీడీ యాట్రిక్, శ్రీనివాసులు, టి. బిక్షపతి, డీపీఓ గోవిందరాజు, ఎంపీహెచ్‌ఈఓలు తదితరులు పాల్గొన్నారు.

నైట్ వాచ్‌మెన్ పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని పులిమామిడి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో నైట్ వాచ్‌మెన్‌గా పనిచేసేందుకు 10 వ తరగతి అర్హత కలిగి , 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి రామచంద్రాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29 నుంచి 31 వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు మండల వనరుల కేంద్రం ఉట్కూరులో దరఖాస్తులు అందించాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 9441458412ను సంప్రదించాలని కోరారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం



నవ తెలంగాణ - ఊట్కూర్

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు దాత హన్మిరెడ్డి ముందుకొచ్చి విరాళం అందించినట్లు పాఠశాల ఉపాధ్యాయుల బృందం తెలిపారు.మండలంలోని బిజ్వార్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10వ తరగతి విద్యార్థులకు ఉదయం ప్రత్యేక తరగతుల నిర్వహిస్తుండడంతో అల్పాహారం అందించుటకు గ్రామ పెద్దలు హన్మిరెడ్డి ముందుకొచ్చి పదివేల రూపాయలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్ కి అందించినట్లు పేర్కొన్నారు. గ్రామ పెద్దలు పాఠశాల చైర్మన్ గాయత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం అల్పాహారం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హన్మిరెడ్డిని పాఠశాల బృందం , విద్యార్థులు అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, ఉపాధ్యాయుల బృందం మహేష్ కుమార్, రమేష్, గోపాల్, నాగరాజు, మనోహర్ హర్ష గ్రామస్తులు మల్లయ్య, వెంకటేష్ గౌడ్. సప్పటి అంజి. ఎన్ రాఘవేందర్, జగదీష్. రామలింగ గౌడ్ . మాల రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలకేంద్రానికి బుధవారం మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యగ్నేశ్వర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం రెండు గంటలకు పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి పాటలు సులభంగా అర్థమయ్యే విధంగా2 డి 3 డి యానిమేషన్ క్యూ ఆర్ కోడ్ కలిగిన స్టడీ మెటీరియల్ విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేసేందుకు హాజరవుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



బ్రహ్మోత్సవాలకు చేనేత పట్టు వస్త్రాలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

త్వరలో జరగబోయే గద్వాల జాతర భూ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు, జమ్ములమ్మ అమ్మవారు పరశురామ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని భూ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో చేనేత కార్మికులచే సాంప్రదాయ బద్ధంగా చేనేత సారే, పట్టు వస్త్రా లను తయారీకి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి సారే, స్వామివారి పట్టు వస్త్రాల తయారీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారి, స్వామి వారి కళ్యాణ, మహోత్సవం పురస్కరించుకొని గద్వాల చేనేత కార్మికులచే అమ్మవారికి కల్యాణానికి చేనేత సారీ, పట్టు వస్త్రాలు ని సమర్పించడం జరుగుతుందన్నారు. గద్వాల చేనేత కార్మికుల ఆధ్వర్యంలో గద్వాల చేనేత కార్మికుల చే సాంప్రదాయం ప్రకారం అమ్మవారి సారే, స్వామి వారి పట్టు వస్త్రాలనును తయారుచేసి అమ్మవారికి, స్వామివారికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. భూ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం రాఘవేంద్ర మంత్రాలయం పీఠాధిపతి ఆశీస్సులతో దినదిన అభివృద్ధి చెందుతుందని, అదేవిధంగా భవిష్యత్తులో దేవాలయం, గద్వాల నియోజకవర్గం రాఘవేంద్ర పీఠాధిపతి ఆశీస్సులతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. భూ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి, జములమ్మ అమ్మవారి ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గం ప్రజలకు రైతులకు సకాలంలో వర్షాలు పడి మంచి పంటలు పండి గిట్టుబాటు ధర రావాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్స్ మురళి, దౌలు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

- ఉపాధ్యాయులు



నవతెలంగాణ - మల్దకల్

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కుర్తి రావులచెరువు జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లాగ్‌లు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల పాలిట గుదిబండగా మారనున్న యూనిఫైడ్ పెన్షన్స్ స్కీంను రద్దు చేయాలని అన్నారు. , గతంలో ఉన్న సీపీఎస్ బూటకం అని, దాన్ని తలదన్నే విధంగా యూపీఎస్ అని ఉద్యోగులను మభ్యపెట్టడం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులపై సవితిప్రేమ చూయిస్తున్నాయన్నారు.ఎట్టి పరిస్థి తుల్లో యూపీఎస్‌ను ఒప్పుకునేది లేదని, ఓపీఎస్ మాత్రమే శరణమని అన్నారు.పాత విధానమైన ఓపీఎస్‌ని ఓల్డ్ పెన్షన్ స్కీమ్ యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఉద్యోగులు ఏ పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ కుర్తి రావులచెరువు ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుపెందర్ ,జోగులాంబ గద్వాల జిల్లా సీపీఎస్ వ్యతిరేక పోరాట గౌరవ అధ్యక్షులు కే బుచ్చన్న, సుబ్బన్న పల్లి రాజశేఖర్ రెడ్డి , రేణుక టీచర్, మౌనిక టీచర్‌లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఎన్ఎస్ యాక్ట్ 316 ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు డా.కురువ విజయ్ కుమార్ తెలిపారు. ఫార్ములా ఈరేస్ రద్దు వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసి, వేలాది కోట్ల రూపాయల పెట్టుబడులు రాకుండా తద్వారా వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా చేసిన తెలంగాణ ముఖ్యమంత్రిపై బీఎన్ఎస్ యాక్ట్ 316 ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ముసీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు డా.చిరుమళ్ల రాకేష్, వాసుదేవ రెడ్డి, రంగినేని అభిలాష్ రావు, మాజీ జెడ్పీటీసీ మహిపాల్ ముదిరాజ్ తదితరులతో కలిసి ఫిర్యాదు చేసినట్లు డా.కురువ విజయ్ కుమార్ తెలిపారు.

విద్య అనేది అందరికీ సమానం

- జడ్జీ గంట కవితా దేవి



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎంవీఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థి తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి గద్వాల జడ్జి గంట కవిత దేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో ఆడ మగ సమానమే మన పిల్లలను చదివించాలి మన మండలం సమాజంల్లో చదువు చాలా అవసరం కాబట్టి తల్లిదండ్రులు ముఖ్యంగా పనుల నుంచి విముక్తి కల్పించి బడులకు పంపించాలని, ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రభుత్వం బడులను బల్లోపెతాం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎంపీడీవో చెన్నయ్య, డీసీపీఓ ఎంవీఎఫ్ ఫౌండేషన్ రాజు , సాయికూమర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ధరూరు

అనుబంధం కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల నూతన క్యాలెండర్ దరూరు మండల కేంద్రంలోని ఎంపీ డీవో కార్యాలయంలో గ్రామ పంచా యతీ వర్కర్ల నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరిం చారు. గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామాలలో పరిశుభ్రంగా చుసుకోవడం జరుగుతుందని, కార్మికులు అధికారులకు అన్నీ విధాలుగా ఉపయోగ పడుతున్నారని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ ధరూర్ మండల అధ్యక్షుడు ర్యాలంపాడు దేవరాజు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్ల వేతనలను వెంటనే విడుదల చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ , రామకృష్ణమ్మ సుజాతమ్మ లచ్చమ్మ వెంకట లచ్చమ్మ బీసన్న శంకరన్న పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం గద్వాల టౌన్ వివిధ వార్డ్‌లకు సంబంధించిన సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. గద్వాల టౌన్ చెందిన 30 మందికి లబ్ధిదారులకు రూ.11లక్ష 22 వేలు 500 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అల యం కమిటీ చైర్మన్ బోయ వెంకట్రాములు, మాజీ కౌన్సిలర్స్ మురళి, విష్ణు ప్రియ దౌలు, పూడూరు కృష్ణ, రిజ్వాన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల..

పెండింగ్ పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశి ంచారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో పరుమాల, గోను పాడు గ్రామాలలో నిర్మిస్తున్న రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణం పనుల పురోగతిపై సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇళ్లను త్వరగా అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశి ంచారు. ప్రాథమిక వసతులైన నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్లు, డ్రైనేజ్ వ్యవస్థ, సెప్టిక్ ట్యాంకులు, పరిసరాల శుభ్రత, సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో భాగంగా ఇప్పటికే కొంత మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, మిగతా లబ్ధిదారులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయాలన్నారు. సమావేశానికి హాజరు కాని విద్యుత్ శాఖ, హౌసింగ్‌శాఖల అధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, ఇరిగేషన్ ఈఈ శ్రీధర్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ లక్ష్మణ్, విద్యుత్ శాఖ ఏ ఈ శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయం డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు



రేపు గద్వాలకు మందకృష్ణ మాదిగ రాక

- ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ



నవతెలంగాణ - మల్దకల్ /గట్టు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ గురువారం గద్వాలకు విచ్చేస్తున్నట్లు ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ పేర్కొన్నారు. మంగళవారం మల్దకల్, గట్టు మండల కేంద్రాలలో మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ, గట్టు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలిగేర ఏసన్నలు హాజరై మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ గద్వాల జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా లక్ష డప్పులు.. వెయ్యి గొం తులు మినీ మహా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మల్దకల్ మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, ఆయా గ్రామ కమిటీ అధ్య క్షులు, డప్పు కళాకారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు అడ్డాకుల మోషన్న మాదిగ మాట్లాడుతూ ధరూర్ మండలం భీంపురంలో బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రాహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్న శుభ సంద ర్భంగా మండలం, జిల్లాలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మాజీ జెడ్పీటీసీ ఎల్కూర్ భాస్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు అమరవాయి తిమ్మన్న మాదిగ, మల్దకల్ యాకోబు, లక్ష డప్పులు వెయ్యి గొంతులు మండల అధ్యక్షుడు మద్దెలబండ తిమ్మప్ప మాదిగ, మల్దకల్ ప్రభాకర్, మద్దెల బండ బతుకన్న, చిన్నరాజు, కుర్తిరావుల చెరువు, బుచ్చన్న దేవన్న, కృష్ణ, అగ్గి నడిపెన్న, బుడ్డన్న, అడ్వకేట్ నాగరాజు, పశువుల డాక్టర్ సవారన్న, మల్దకల్ తిమ్మప్ప, నాగర్ దొడ్డి తిమ్మప్ప, నీలిపల్లి శంకర్, ఆనంద్ , ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ మాదిగ, వాల్మీకి బోయ సంఘ జిల్లా నాయకులు ఎస్.రాము, బోయ వర్ల ఈరప్ప, బోయ చిన్న , బోయ మల్దకల్ పెద్ద ఈరప్ప , ఉప్పరిబాబు, డప్పు కళాకారుల గట్టు మండల అధ్యక్షులు వీఎన్ఆర్ నరసిం హులు , గంగుమన్ దొడ్డి మాజీ సర్పంచ్ సంతోష్ , గొర్లఖాన్ దొడ్డి గ్రామ అధ్యక్షులు నరసింహులు , అరగిద్ద ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తిమ్మప్ప , ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు బండారి జేయన్న, తిక్కన్న, ఏజికేల్ తిమ్మప్ప ,మెసేక్ , తిమోతి , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



పదో తరగతి పబ్లిక్ పరీక్షలపై అవగాహన

- జిల్లా ఉపాధి కల్పనాధికారి డాక్టర్ ప్రియాంక

నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ఉన్న కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థినులకు కెరీర్ గైడ్‌లెన్స్‌పై జిల్లా ఉపాధి కల్పనాధికారి డాక్టర్ ప్రియాంక మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందులో భాగంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఎలా చదివితే మార్కుల శాతం పెరుగుతుందో తెలియజేస్తూ అనంతరం పదవ తరగతి ఉత్తీర్ణులైన తర్వాత ఎలాంటి కోర్సులను ఎంచుకుంటే ఉపాధి ఏ రకంగా పొందవచ్చో అదేవిధంగా పరీక్షల తర్వాత అకాడమిక్ కోర్సులకు మధ్య ఉన్న సమయాన్ని నైపుణ్యంగల కోర్సులను నేర్చుకొనుటకు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమయంలోనే తగిన లక్ష్యాన్ని ఏర్పరచుకొని అందుకు తగ్గట్లుగా కృషి చేస్తేనే అనుకున్నది సాధించగలుగుతామని విద్యార్థినులకు ప్రేరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నల్లారెడ్డి , మండల పరిషత్ అభివృద్ధి అధికారి చెన్నయ్య , జిల్లా బాలిక సంరక్షణ అధికారులు కళాశాల ప్రిన్సిపాల్ గుంటి గోపీలత, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



ఇటీవల జనవరి 24న కేంద్ర ఆర్థిక శాఖ యూనిఫైడ్ పెన్షన్ విధానం (యూపీఎస్)పై జారీచేసిన నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లోను, కళాశాలల్లో తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం యూపీఎస్ యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ప్రతులు దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రం కృష్ణవేణి చౌక్ దగ్గర సాయంత్రం 6 గంటలకు వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో యూపీఎస్ ప్రతులను దహనం చేస్తూ నిరసనలు తెలపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని గత దశాబ్ద కాలంగా తీవ్ర పోరాటం చేస్తుంటే ఇప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ కార్పొరేట్ శక్తులకు తలొగ్గి ఈ యూపీఎస్ విధానం తీసుకురావడం అప్రజాస్వామికమని, ఇది కేవలం షేర్ మార్కెట్లోకి నిరంతరాయంగా పెట్టుబడులు పెట్టే విధంగా ఉందే తప్పా, ఈ విధానంలో ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబ-సామా జిక భద్రత కోణం లేదని తీవ్రంగా విమర్శించారు. ఈ విధానం వల్ల ఉద్యోగి తన సర్వీస్ కాలంలో జమ చేసిన ప్రతినెల బేసిక్ ప్లస్ డీఏ లో 10 శాతం చొప్పున జమ చేసిన సొమ్మును ఎన్పీఎస్ ట్రస్ట్ కు బదిలీ చేసిన తర్వాతనే ఉద్యోగికి సర్వీస్ పెన్షన్ నిర్ణయించడం అనేది అత్యంత దారుణమైన చర్య అని దీన్ని సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ కూడా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కంట్రిబ్యూషన్ లేకుండా పెన్షన్ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని సుప్రీంకోర్టు నకారా కేసును గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు నాగరాజు , జిల్లా గౌరవ అధ్యక్షులు బుచ్చన, టీఎ న్జీవో జిల్లా అధ్యక్షులు నాగార్జున గౌడ్, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మన్న , టిపీఆర్టియూ జిల్లా అధ్యక్షులు, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, టిఎస్పిటీఏ జిల్లా అధ్యక్షులు తిమ్మప్ప, సీపీయూ యూనియన్ జిల్లా సహ అధ్యక్షులు సాతర్ల రఘు, వైస్ ప్రెసిడెంట్ ఎల్ల స్వామి, పాల్వాయి లక్ష్మి నారాయణ, జిల్లా కార్యదర్శి రాజేష్, పరుశ రాముడు, నాగరాజు, వీరేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



మైనారిటీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మైనార్టీ ఉద్యోగుల నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను మంగళవారం అదనపు కలెక్టర్ నర్సింగరావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ బషీర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలీం, స్టేట్ కౌన్సిల్ మెంబర్ బషీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఖాజా పాషా, కోశాధికారి హనీఫ్, జాయింట్ సెక్రటరీ షేక్ ఫరీద్దీన్ , మస్తాన్ వలి, దర్వేష్ బాబా తదితరులు పాల్గొన్నారు.

దేశంలో శాంతి భద్రతలు క్షిణించాయి

- బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న



నవతెలంగాణ - ధరూర్

దేశంలో శాంతిభద్రతలు క్షిణించాయని బహుజన్ సమాజ్ పార్టీ ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న అన్నారు. హర్యాన రాష్ట్ర బహుజన్ సమాజ్ పార్టీ కార్యదర్శి హర్బి లాస్ రజ్జుమజర హత్యను ఖండిస్తూ నిరసన చేపట్టారు. బీజేపీ పాలిత ప్రాంతాలలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులపై హత్యలు, దాడులు జరగడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. మంగళవారం ధరూర్ మండలంలోని సోంపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర బహుజన్ సమాజ్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. దేశంలో బహుజన్ సమాజ్ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక హత్యలు, దాడులు చేస్తున్నారని అన్నారు. మహనీయుల సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువెళ్లే బహుజన నాయకుల పై భారతీయ జనతా పార్టీ కుట్రపన్ని హత్యలు, దాడులకు పాల్పడుతుందని అన్నారు. గత ఆరు నెలల క్రితం తమిళనాడు బీఎస్పీ చీఫ్ ఆర్మ్ స్ట్రాంగ్ ను హతమార్చడం జరిగిందన్నారు. నేటికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోలేదన్నారు. మహనీయుల సిద్ధాంతాలను దేశంలో లేకుండా చేయడానికి భారతీయ జనతా పార్టీ కుట్ర పడుతుందన్నారు. హర్బిలాస్ రజ్జుమజరను హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో తాయమ్మ, రాముడు, చంద్ర శేఖర్, అశోక్ పాల్గొన్నారు.

అధ్యాపకులను నియమించాలని ..

హెచ్‌ఎంకు వినతి



జోగులాంబ గద్వాల :

గద్వాల పట్టణంలోని మైనారిటీ గురుకుల విద్యా సంస్థలో గణితం, హిందీ బోధించే అధ్యాపకులు లేక విద్యార్థులు చదువులో వెనుక బడిపోయారని విద్యార్థి నుల తల్లిదండ్రులు మంగళవారం కళాశాల ప్రధానోపాధ్యాయురాలుకు వినతి పత్రం అందజేశారు. గత మూడు నెలలనుంచి రెండు సబ్జెక్టులకు ఎవరిని నియమించనందున గణితం, హిందీలో పట్టుకోల్పోతున్నారని వాపోయారు. ఇప్పటికైనా గణితం, హిందీ అధ్యాపకులను నియమించాలని విద్యార్థి నుల తల్లి దండ్రులు ఎండీ రఫీ, బషీర్ అహ్మద్, చాంద్ పాషా, అక్బర్ భాషలు కోరారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్య శిబిరం

నవతెలంగాణ - ధరూరు

జోగులంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల కేంద్రంలో మంగళవారం హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహంలో విద్యార్థులకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. విద్యార్థులకు ఒక డెటాల్ సోప్ పంపిణీ చే శారు. ఈ ప్రోగ్రాంలో పీహెచ్‌సీ డాక్టర్, సూపర్‌వైజర్, సీహెచ్ఓ సిస్టర్స్, మండల ఎంఈఓ , రవీంద్రబాబు, వసతి గృహ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం

మరికల్ : నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తాలో రైతు భరోసా పొందిన రైతులతో ఇందిరమ్మ ఇండ్ల ,లబ్దిదారుల సమక్షంలో, రేషన్ కార్డులు మంజూరు ఆత్మీయ భరోసా రైతు భరోసా, పొందిన లబ్దిదారుల తరపున నారాయణపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, పట్టణ కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల, రైతులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నారాయణపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి ,నారాయణపేట జిలా డీసీసీబీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాణా సంచా కాల్చి సంబు రాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మేళా నాయ కురాలు విన్నతమ్మ, మరికల్ మండల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు, హరీష్, బెల గుంది వీరన్న, గొల్ల కృష్ణయ్య, ధన్వాడ పీఏసీఎస్ అధ్యక్షులు, వెంకట్రామారెడ్డి, సీమ గోపాల్, సూర్య ప్రకాష్, సురేందర్ గౌడ్, రామన్ గౌడు, ఇబ్రహీంపట్నం సత్య నారాయణ, జనార్ధన్, బొంత మొగులయ్య, అంజల్ రెడ్డి, పెంట మీద రాఘవేంద్ర, పీ. రామకృష్ణ, జె మల్లయ్య, మండల యూత్ అధ్యక్షులుఅంజనేయులు,శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.